సాక్షి 24|7

జయశంకర్ భూపాలపల్లి

బుధవారం
23-8-2017

మంజూర్‌నగర్‌లోనే..

- కొత్త కలెక్టరేట్‌కు స్థలం ఖరారు
- 30 ఎకరాల స్థలం కేటాయింపు
- త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం

- వివరాలు 2లో▸

ఏటూరునాగారం: బూటారం పెద్ద చెరువులో కొద్దిపాటి వరదనీరే చేరగా శిఖంలో కనిపిస్తున్న గడ్డి



చెరువుల్లో చేరింది కొంతే..

జిల్లాలో వర్షాభావ పరిస్థితులు

- సంపూర్ణంగా నిండని చెరువులు
- 2,075 చెరువుల్లో నిండినవి 205
- చెరువు కింద రైతుల్లో ఆందోళన
- సెప్టెంబర్‌పైనే ఆశలు

భూపాలపల్లి: నైరుతి రుతుపవనాల ప్రభావంతో కురిసిన వర్షాలకు జిల్లాలోని చెరువులు పూర్తిస్థాయిలో నిండలేదు. వర్షాకాలం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా చెరువుల్లోకి ఇప్పటివరకు వరదనీరు కొంతమాత్రమే చేరింది. జిల్లాలో మొత్తం 2,075 చెరువులు ఉండగా 205 మాత్రమే పూర్తిగా నిండి మత్తడి పోస్తున్నాయి. భారీ వర్షాలు కురిస్తేనే మిగతా చెరువులు నిండే అవకాశాలు కనిపిస్తున్నాయి. గడిచిన వారం రోజుల్లో ములుగు డివిజన్‌లో కురిసిన భారీ వర్షాల కారణంగా పలు చెరువుల్లో జలకళ సంతరించుకుంది. మిగిలిన ప్రాంతాల్లోని చెరువుల్లోకి

- మిగతా 2లో▸

గణపురం మత్స్య సొసైటీ ఎన్నికల్లో

గందరగోళం

చైర్మన్ ఎన్నిక నిలిపివేస్తూ ఉత్తర్వులు

- ఓట్ల జాబితాలో తమ పేర్లు లేవని కొందరి ఫిర్యాదు
- టీఆర్‌ఎస్ కుట్ర చేస్తోందంటూ టీడీపీ నాయకుల ఆందోళన
- ప్రభుత్వానికి అనుకూలంగా టీఆర్‌ఎస్ నాయకుల నినాదాలు
- రంగంలోకి దిగిన పోలీసులు.. పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

గణపురం(భూపాలపల్లి):

గణపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల విషయమై మంగళవారం స్థానికంగా గందరగోళం నెలకొంది. గణపురం మత్స్య సొసైటీ ఎన్నికలు ఈనెల 21న జరిగాయి. ఈ ఎన్నికల్లో 9 మంది డైరెక్టర్లకు టీఆర్‌ఎస్, టీడీపీ, బీజేపీ మద్దతుతో 29 మంది పోటీ చేశారు. టీడీపీ మద్దతుదారులు ఐదుగురు, టీఆర్‌ఎస్ మద్దతుదారులు నలుగురు డైరెక్టర్లుగా గెలుపొందారు. కాగా మంగళవారం గణపురం మత్స్య సొసైటీ చైర్మన్ ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. కానీ ఈలోగా ఎన్నిక నిలిపివేయాలని రాష్ట్ర మత్స్యశాఖ ప్రత్యేక అధికారి జి.కల్యాణ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో టీడీపీ, టీఆర్‌ఎస్ నాయకులు

- మిగతా 2లో▸



కూలీలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వీరయ్య

ప్రజల కష్టాలను విస్మరించిన ప్రభుత్వం

- టీఆర్‌ఎస్ అనుచరులకే 'డబుల్' ఇళ్లు
- మన ఊరికి - మన వీరన్న కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పోడెం వీరయ్య

- వివరాలు 2లో▸

చితికిపోతున్న చిన్నారులు

- వివిధ అనారోగ్య సమస్యలతో బలహీనమవుతున్న బాలలు
- వైద్య పరీక్షల్లో బహిర్గతం
- 30 రకాల వ్యాధులపై పరిశీలన
- ఉమ్మడి జిల్లాలో 31,207 మంది గుర్తింపు
- డైక్ సెంటర్‌లో సక్రమంగా అందని వైద్యం
- డాక్టర్ల కొరతతో మరిన్ని ఇబ్బందులు

నర్సంపేట: నేటి బాలలే రేపటి పౌరులు.. బాలలు ఆరోగ్యంగా ఉంటే భవిష్యత్ తరం బాగుంటుంది.. ఆహారపు అలవాట్లలో మార్పు.. పాఠశాలకు వెళ్లి చక్కగా చదువుకోవాల్సిన వయసులో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉండడానికి ఎన్నో రకాల ప్రయత్నిస్తున్నా తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో పలు వ్యాధులతో చితికిపోతున్నారు. ఈ విషయం రాష్ట్రీయ బాలస్వస్థ్య

- మిగతా 2లో▸



విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

జిల్లాల వారీగా ఆర్‌బీఎస్‌కే గుర్తించిన వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులు

జిల్లా	గుర్తించిన పిల్లలు
వరంగల్ రూరల్	5,254
వరంగల్ అర్బన్	8360
భూపాలపల్లి	4703
మహబూబాబాద్	8733
జనగామ	4157
మొత్తం	31,207

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి.. సెల్ఫీ తీసి పంపించండి..

రసాయన పదార్థాలతో తయారుచేస్తున్న వినాయక విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయకచవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించండి. మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి 90102 00249నంబర్‌కు వాట్సాప్ చేయండి. మీ పేరు, చిరునామా కూడా పంపండి. ఎంపిక చేసిన వాటిని ఆదివారం సంచికలో ప్రచురిస్తాం.

పంపించాల్సిన నంబర్ : 9010 200249

చితికిపోతున్న చిన్నారులు

▸మొదటిపేజీ తరువాయి

కార్యక్రమంలో బయటపడగా వైద్యం అందించేందుకు కార్యాచరణ మొదలైంది. రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమాన్ని ప్రభుత్వం గత విద్యాసంవత్సరం ఆగస్టు నుంచి చేపట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్, మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వైద్య బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో ఒక పురుష, ఒక స్త్రీ ఎంబీబీఎస్ వైద్యులు ఉంటారు. వీరితో పాటు ఇద్దరు ఆయుష్ వైద్యులు, ఒక ఫార్మసిస్టు, ఏఎన్ఎం ఉండేలా చూసుకున్నారు. జిల్లా స్థాయి నుంచి నిర్ణయించిన తేదీల వారీగా ఈ బృందాలు అంగన్‌వాడీలు, పాఠశాలలకు వెళ్లి పిల్లలకు పరీక్షలు నిర్వహిస్తారు.

30రకాల వ్యాధుల వివరాల సేకరణ

ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య బృందాలు పాఠశాలలు, అంగన్‌వాడీలు తిరిగి వైద్య పరీక్షలు చేస్తున్నారు. ఒక్కో బృందం రోజూ తప్పనిసరిగా 120 నుంచి 130 మంది విద్యార్థులను పరీక్షించేలా ప్రణాళిక రూపొందించారు. మొత్తం 30 రకాల ఆరోగ్యపరమైన ఇబ్బందులతో సతమతమవుతున్న విద్యార్థుల వివరాలను సేకరిస్తున్నారు. గత ఏడాది ఆగస్టు నుంచి ఈ ఏడాది ఆగస్టు 17వ తేదీ వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 31,207 మంది పిల్లలను గుర్తించారు. అందులో వరంగల్ రూరల్ జిల్లాలో 5,254, వరంగల్ అర్బన్ జిల్లాలో 8,360, మహబూబాబాద్ 8,733, జనగామ 4,157, జయశంకర్ భూపాలపల్లిలో 4,703 మంది ఉన్నారు. వీరిలో ప్రధానంగా దంత సమస్యలతో 5,523, కంటి సమస్యలతో 3,553, రక్తహీనతతో 3,015, పుట్టుకతో వచ్చే గుండె సంబంధ సమస్యలతో 282, చెవిలో చీము కారడం లాంటి ఇబ్బందులతో 1,281 మంది పిల్లలు బాధపడుతున్నట్లు గుర్తించారు.

డైక్ సెంటర్ అంతమాత్రమే..

క్షేత్రస్థాయిలోకి వెళ్లిన వైద్య బృందాలు మెరుగైన చికిత్స అవసరం ఉన్న పిల్లలను డీఈఐసీ (డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్ వెన్షన్ సెంటర్)కి రెఫర్ చేస్తారు. వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో పీడియాట్రిక్ విభాగంలో ఒక చాంబర్‌ను ఏర్పాటు చేశారు. అందులో సరిపడా సిబ్బందిని నియమించకపోవడంతో అనుకున్న స్థాయిలో చిన్నారులకు వైద్యం అందడం లేదు.

ప్రజల కష్టాలను విస్మరించిన ప్రభుత్వం

ములుగు: టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కష్టాలను పూర్తిగా విస్మరించి స్వార్థ ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని టీపీసీసీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఆరోపించారు. ఇంటింటికి కాంగ్రెస్, మన ఊరికి – మన వీరన్న కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజైన మంగళవారం ఆయన మండలంలోని ఇంచర్ల, బరిగలోనిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. బరిగలోనిపల్లిలో ఎండీ.షేక్‌హసీనా టీఆర్ఎస్ ప్రభుత్వం తనకు కేటాయించిన డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు ఇదే అంటూ పూరిగుడిసెను చూపించి ఎద్దేవా చేయగా, వీరయ్య రాష్ట్ర ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను టీఆర్ఎస్ అనుకూల గ్రామాలకు, అనుయాయులకు మాత్రమే కేటాయిస్తున్నారని మండిపడ్డారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మస్రగాని వినయ్‌కుమార్, మండల అధ్యక్షుడు వేములపల్లి భిక్షపతి, బండారుపల్లి సర్పంచ్ జంజిరాల దేవయ్య, నాయకులు చెన్న కిషోర్, చిక్కుల రాములు, మామిడి అశోక్, గంధ్రకోట సుదీర్, తిరుపతి, కుమార్, కూనూరు అశోక్, నాగపురి హరి, నరేందర్‌రెడ్డి, కాకి పురుషోత్తం, జనగాం రవి, సూర్యనారాయణ, దూడబోయిన శ్రీనివాస్, మహేందర్, రవి, కోడిపాక మహేందర్, చింతం శ్రావన్ పాల్గొన్నారు.

మంజూర్‌నగర్‌లోనే..

- కొత్త కలెక్టరేట్‌కు స్థలం ఖరారు
- 30 ఎకరాల స్థలం కేటాయింపు
- త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం

భూపాలపల్లి అర్బన్: కలెక్టరేట్ భవన సముదాయం నిర్మాణానికి స్థలం ఖరారైంది. దీంతో ఎక్కడ నిర్మిస్తారని కొద్ది రోజులుగా ఉన్న ఉత్కంఠకు తెరపడింది. ఎట్టకేలకు మంజూర్‌నగర్‌లో నిర్మించాలని నిర్ణయిస్తూ కలెక్టర్ మురళి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాల పునర్విభజన తర్వాత కలెక్టరేట్‌ను కొంపల్లి శివారులోని మంజూర్‌నగర్‌లో నిర్మించాలని జిల్లా యంత్రాంగం ఈ స్థలాన్ని ఎంపిక చేసింది. భవన నిర్మాణ పనుల బాధ్యతను ఆర్అండ్‌బీశాఖ అధికారులకు అప్పగించారు. అయితే ఈ స్థలం వాస్తుకు లేదని ఆయా అధికారులు అప్పట్లో తెలియజేసినట్లు సమాచారం. దీంతో కలెక్టర్ మురళి భూపాలపల్లి పట్టణంలోని బాంబులగడ్డ, జంగేడు శివారు కాకతీయకాలనీ సమీపంలో రెవెన్యూ స్థలాలను పరిశీలించారు. ఆయా స్థలాలు కలెక్టరేట్ భవన సముదాయాలకు అనుకూలంగా లేకపోవడంతో మంజూర్‌నగర్‌లోని స్థలాన్ని ఖరారు చేశారు.

33ఎకరాల్లో నిర్మాణం

మంజూర్‌నగర్‌లో సర్వే నంబర్ 141లో గతంలో స్థలాన్ని గుర్తించి హద్దులు పాతారు. నూతన భవన సముదాయానికి విశాలమైన ఖాళీ స్థలం ఉండేందుకు అదనంగా మరికొంత స్థలాన్ని తీసుకోనున్నారు. మొత్తం 30 ఎకరాల్లో అన్ని జిల్లా స్థాయి కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించారు. పనులను సంబంధిత కాంట్రాక్టర్ త్వరలోనే ప్రారంభించనున్నారు.

ఊహాగానాలు తారుమారు

కలెక్టర్ కార్యాలయం మంజూర్‌నగర్‌లో నిర్మించకుండా ఇతర స్థలాల్లో నిర్మిస్తారని కొద్ది రోజులు ప్రచారం జరిగింది. దీంతో బాంబులగడ్డ, జంగేడు గ్రామాల ప్రజలు, రియల్‌ఎస్టేట్ వ్యాపారుల్లో నూతన ఆశలురేకెత్తాయి. దీంతో మంజూర్‌నగర్‌లో భూములు కొన్నవారు నిరాశకు గురయ్యారు. ఇప్పుడు ఊహాగానాలు తారుమారై మంజూర్‌నగర్‌లో ఖరారు కాగా వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గనుల ప్రభావంతోనే...

సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణానికి మంజూర్‌నగర్ 141 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమిని ఎంపిక చేసినట్లు కలెక్టర్ మురళి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని బాంబులగడ్డ, జంగేడు, కొంపెల్లి శివారు అటవీశాఖ భూములను పరిశీలించామని, ఆయా స్థలాల్లో సింగరేణి భూగర్భ గనులు ఉండటాన్ని గుర్తించి, భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా రెవెన్యూ అధికారులు సూచించిన మంజూర్‌నగర్‌లోని స్థలాన్ని ఖరారు చేసినట్లు వివరించారు. ఇక్కడ గుర్తించిన 26 ఎకరాలకు అదనంగా 4 ఎకరాలు కలుపుకొని 30 ఎకరాల్లో కలెక్టరేట్ నిర్మించనున్నట్లు తెలిపారు.

చెరువుల్లో చేరింది కొంతే..

▸మొదటిపేజీ తరువాయి

వరదనీరు కొద్దిపాటిగానే చేరింది.

రైతుల్లో ఆందోళన..

జిల్లాలో మొత్తం 2,075 చెరువులు ఉన్నాయి. ఇందులో సగం కూడా నిండని చెరువులు 513 ఉన్నాయి. అంటే 25శాతం చెరువుల శిఖాల్లో నేల కనిపిస్తోంది. దీంతో చెరువుల కింద పంటలు సాగు చేసే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి నిల్వ సామర్థ్యానికి సగానికి పైగా నిండిన చెరువులు 1,357 ఉన్నాయి. ఇందులో మోస్తరు వర్షాలకు మత్తడిపడే చెరువులు సుమారు 20 వరకు ఉన్నాయి. సెప్టెంబర్ మొదటి వారంలో వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే చెరువులు నిండే అవకాశాలు ఉన్నాయి. జూలై మొదట్లో వర్షాలు కురిసినప్పటికీ ఆతర్వాత ముఖం చాటేశాయి. దీంతో చెరువుల్లో చేరిన నీరు ఇంకిపోయింది. ఈనెల మొదటి, రెండు వారాల్లో కురిసిన వర్షాలకు చెరువుల్లోకి కొంతమేరకు నీరు చేరడం ఊరటనిచ్చింది.

ఆగస్టులో సమృద్ధిగా...

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది జిల్లాలో లోటు వర్షపాతం నమోదైంది. జూన్, జూలైలో వర్షాలు సమృద్ధిగా కురవనప్పటికీ ఆగస్టులో ఎక్కువ వర్షపాతం నమోదైంది. 304.8 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి గాను ఈ నెలలో ఏకంగా 630.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. దీంతో రైతులకు కొంత ఊరట లభించింది. అయితే జిల్లాలోని గణపురం, మల్హర్, చిట్యాల, టేకుమట్ల, రేగొండ మండలాల్లో ఖరీఫ్ ప్రారంభం నుంచి తక్కువ వర్షపాతం నమోదైంది. సెప్టెంబర్‌లో కురిసే వర్షాల ఆధారంగానే చెరువుల కింద జరిగే వ్యవసాయం ఆధారపడి ఉంది.

జిల్లాలో ఉన్న 2,075 చెరువుల్లో వరదనీరు చేరిన వివరాలు

0-25 శాతం	25-50	50-75	75-100	మత్తడి పడినవి
251	262	907	450	205

జిల్లాలో వర్షపాతం వివరాలు (మిల్లీ మీటర్లలో..)

సంవత్సరం	జూన్	జూలై	ఆగస్టు
2016	277.9	362.3	192.8
2017	247.6	217.8	630.2

గణపురం మత్స్య సొసైటీ ఎన్నికల్లో గందరగోళం

▸మొదటిపేజీ తరువాయి

పరస్పరం వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ ఆందోళనకు దిగారు.

మంత్రి తలసానికి ఫిర్యాదు

మత్స్య సొసైటీ ఎన్నికల ఓటరు జాబితాలో తమ పేర్లు లేవని, ఓటు హక్కు కలిగినప్పటికీ జాబితాలో లేదని, ఒకరి బదులు మరొకరు ఓటు వేశారంటూ టీఆర్ఎస్‌కు చెందిన కొందరు సభ్యులు రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఫిర్యాదు చేశారు. మంత్రి ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.

ఎన్నికల అధికారి రాకపోవడంతో..

చైర్మన్ ఎన్నికకు సంబంధిత ఎన్నికల అధికారి వేణుగోపాల్ మంగళవారం మధ్యాహ్నం వరకు రాలేదు. దీంతో ఎన్నికలు రద్దు చేశారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. టీఆర్ఎస్ నాయకులు రాత్రికి రాత్రే కుట్ర పన్ని ఇలా ఉత్తర్వులు జారీ చేయించారని ఆరోపిస్తూ టీడీపీ నాయకులు మండలకేంద్రంలోని ధర్నాకు దిగారు. ప్రభుత్వానికి, స్పీకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రతిగా టీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వానికి మద్దతుగా నినాదాలకు దిగారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ములుగు డీఎస్పీ దక్షిణమూర్తి, గణపురం, వెంకటాపురం ఎస్సైలు ప్రవీణ్‌కుమార్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో ఎలాంటి ఘర్షణ వాతావరణం చోటు చేసుకోలేదు.





టీడీపీ, టీఆర్ఎస్ శ్రేణులను పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి టీఆర్ఎస్ రెబల్

గణపురం మత్స్య సహకార సంఘం ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీయే గెలపొందిందని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుజ్జ లక్ష్మణ్‌రావు, జెడ్పీటీసీ సభ్యుడు మోటపోతుల శివశంకర్‌గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 9 మంది డైరెక్టర్లకుగాను నలుగురు టీఆర్ఎస్, నలుగురు టీడీపీకి చెందిన అభ్యర్థులు గెలుపొందారని, ఇండిపెండెంట్‌గా గెలిచిన రమేష్ తమ పార్టీకి రెబెల్‌గా బరిలోకి దిగి గెలుపొందాడని వివరించారు. టీడీపీ నాయకులు రమేష్‌ను తమ క్యాంపులోకి తీసుకెళ్లి ఐదుగురు డైరెక్టర్లు తామే గెలుపొందామని చెప్పుకుంటున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ నాయకులు తాళ్లపెల్లి భాస్కర్‌రావు, దేవిప్రసాద్ నాయుడు, రత్నం రవి, పొట్ల నగేష్, వడ్లకొండ నారాయణ, గుర్రం తిరుపతి పాల్గొన్నారు.

రేపు 'మీసేవ'లు నిలిపివేత

భూపాలపల్లి: ఈనెల 24న మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 3గంటల వరకు మీసేవ సర్వీసులు పనిచేయవని 'మీసేవ' జిల్లా మేనేజర్ శ్రీకాంత్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈఎస్‌డీ సర్వీసుల పనితీరు మెరుగుపరిచేందుకు, కొత్త సర్వీస్ ప్రొవైడర్లకు పాస్‌వర్డ్ రీసెట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు, మీసేవ నిర్వాహకులు సహకరించాలని కోరారు.

నంద్యాలలో టీడీపీకి గుణపాఠం తప్పదు

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్

భూపాలపల్లి అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొంది టీడీపీకి గుణపాఠం తప్పదని వైఎస్సార్ సీపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఓ ప్రకటనలో తెలిపారు. నంద్యాల ఎన్నికల ఆఖరు రోజు ప్రచారంలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. అక్కడ ఓటర్లు వైఎస్సార్ సీపీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. టీడీపీ పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని వివరించారు.

రాజస్థాన్ యువతుల రగడ!



పోలీసులు అదుపులో ఉన్న యువతులు



కౌన్సెలింగ్ ఇస్తున్న ఏసీపీ చైతన్యకుమార్

- రోడ్లపై వాహనాల అడ్డగింత.. ఆపై వసూళ్లు
- వ్యవసాయం కలిసిరాక వలస
- నిరుపయోగంగా ఉన్న రైల్వే క్వార్టర్లలో బస
- అరెస్టు చేసిన వరంగల్ పోలీసులు

కరీమాబాద్:

ప్యాంట్, షర్టు ధరించిన నలుగురు అమ్మాయిలు ఒక జట్టుగా ఏర్పడ్డారు. ఒకే రకమైన దుస్తులు ధరించారు. వరంగల్ నగరంలో పలు రోడ్ల వెంట ట్రాఫిక్ పోలీసుల తరహాలో వాహనాలు ఆపేస్తున్నారు. ఆపదలో ఉన్న వాళ్లకు సాయం చేయాల్సిందిగా చెబుతూ వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ విషయం ఎట్టకేలకు వరంగల్ పోలీసులకు తెలియడంతో రాజస్థాన్‌లోని జోధ్‌పూర్, పాలీ ప్రాంతాలకు చెందిన నలుగురు యువతులు సునీతారాయ్, ప్రీతీరాయ్, డూలీరాయ్, దినేష్‌రాయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారణ చేయగా పలు ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. రాజస్థాన్‌కు చెందిన దాదాపు ముప్పై మంది యువతులు రైలు మార్గం ద్వారా కాజీపేటకు చేరుకున్నారు. ఇక్కడ నిరుపయోగంగా ఉన్న రైల్వే క్వార్టర్లలో వారు రాత్రి బస చేశారు. అనంతరం నలుగురైదుగురు ఒక జట్టుగా విడిపోయి వరంగల్ శివారులో ఉన్న ప్రధాన రహదారులపై వాహనాలను ఆపి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించారు. తామంతా రాజస్థాన్‌లో వ్యవసాయ కుటుంబాలకు చెందిన వారమని, అక్కడ వ్యవసాయంలో నష్టం రావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయని, అందుకే సాయం చేయాలంటూ డబ్బులు అడుగుతున్నట్లు పోలీసుల అదుపులో ఉన్న యువతులు తెలిపారు.

రోడ్డుపై ఆపి.. లేఖ ఇచ్చి..

వరంగల్ ఉర్సు బైపాస్ రోడ్డు గణపతి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోని రోడ్డుపై వచ్చిపోయే వాహనాదారులు, బాటసారులను ఆపుతున్నారు. హ్యూమన్ రిప్రెసెన్సేషన్ పేరుతో ఉన్న లేఖను అందిస్తున్నారు. అందులో రాంపూర్ గ్రామంలో ఇళ్లు కూలిపోయానని, మానవతా దృక్పథంలో ఆదుకోవాలని రాసి ఉంటుంది. దీనికి స్పందించిన కొందరు వారికి డబ్బులు ఇచ్చారు.

మరింత లోతుగా విచారణ..

నెల రోజుల క్రితం ఉర్సురోడ్డులో హిందీలో మాట్లాడుతున్న యువతులు వాహనాలు ఆపి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు. కాగా మంగళవారం మరో నలుగురు యువతులు ఇదే పని చేస్తూ పోలీసుల కంటపడటం, మొత్తం 30 మంది వరకు వరంగల్‌కు వచ్చామని చెప్పడంతో పోలీసులు మరింత లోతుగా విచారణ ప్రారంభించారు. కుటుంబ సభ్యులు ఎవరూ లేకుండా 30 మందికి పైగా యువతులు రాజస్థాన్ నుంచి వరంగల్ రావడం, నిరుపయోగంగా ఉన్న క్వార్టర్లలో బస చేస్తున్నామని చెప్పడం, అందరూ ఆధునిక వేషధారణలో ఉండటం అనేక సందేహాలకు తావిస్తోంది. తొలుత వీరికి కౌన్సెలింగ్ ఇవ్వాలని నిర్ణయించారు. అక్కడ లభించే ఆధారాల ద్వారా విచారణలో వేగం పెంచాలని పోలీసు వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

బలవంతపు వసూళ్లు చేస్తే కేసులు పెడతాం
ఏసీపీ చైతన్యకుమార్

కరీమాబాద్: వాహనదారులు, బాటసారులను ఆపి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తే కేసు నమోదు చేస్తామని వరంగల్ ఏసీపీ చైతన్యకుమార్ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం రాత్రి రాజస్థాన్ నుంచి వచ్చిన యువతులు, మహిళలు 29 మందికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అంతకుముందు వారి వివరాలు, ఆధార్ కార్డులు, ఫొటోలు తీసుకున్నారు. అలాగే వారి వద్ద ఉన్న బ్యాగులను పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ చైతన్యకుమార్ మాట్లాడుతూ రాజస్థాన్, ఢిల్లీ మొదలైన ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు, యువతులు దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి అక్కడ రెండు మూడు రోజులుంటారని, ఇందులో యువతులు కొందరు వైట్ షర్టులు, గ్రే కలర్ ప్యాంటులు వేసుకుని రోడ్డుకు అడ్డంగా ఉంటూ వచ్చేపోయే వాహనదారులను ఆపి బలవంతంగా వసూళ్లు చేస్తుంటారన్నారు. మంగళవారం ఉర్సు బైపాస్ రోడ్ గణపతి ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా రోడ్డు మీద ఇలాగే అడుక్కుంటుంటే వారిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చినట్లు ఏసీపీ వివరించారు. వారందరినీ వరంగల్ రైల్వే స్టేషన్‌కు తరలించి అక్కడి నుంచి తిరుపతికి వెళతామంటే పంపించినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా తాము వరదలు వచ్చి అన్నీ కోల్పోయి అడుక్కునేందుకు రాజస్థాన్ నుంచి ఇక్కడికి వచ్చినట్లు రాజస్థానీ మహిళల ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తున్న పరిమిళ, లాలీ తెలిపారు. కార్యక్రమంలో మిల్స్‌కాలనీ సీఐ పుప్పాల తిరుమల్, ఇంతెజార్‌గంజ్ సీఐ రవికుమార్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి ముగ్గురు దుర్మరణం



సరిత(ఫైల్)

సంగెం(పరకాల)/మహబూబాబాద్ రూరల్/రైల్వేగేట్: రైలు నుంచి జారి పడి ఇద్దరు మృతి చెందగా, మరొకరు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని దుర్మరణం పాలయ్యారు. వరంగల్ జీఆర్‌పీ సీఐ జూపల్లి వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్‌లోని బుక్కాబజార్‌కు చెందిన ఇమ్మడి సరిత(40) తన భర్త విజయ్‌కుమార్‌తో కలిసి సోమవారం వరంగల్‌కు వచ్చింది. శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలులో ఇంటికి తిరిగి వెళ్తుండగా చింతలపల్లి స్టేషన్ సమీపంలో రైలు డోర్ నుంచి జారిపడి దుర్మరణం చెందింది. అలాగే హన్మకొండ మండల పైడిపల్లి గ్రామానికి చెందిన బండి నర్సయ్య(73) వరంగల్ అండర్ బ్రిడ్జ్ సమీపంలోని రైల్వే ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. ఖమ్మం జిల్లా కచిరాజ్‌గూడెంకు చెందిన ఝల్ది కిశోర్(23) వరంగల్‌కు షిరిడీ ఎక్స్‌ప్రెస్ రైలులో వస్తుండగా కేసముద్రం రైల్వేస్టేషన్ దాటిన తర్వాత డోర్‌లో నుంచి కిందపడి మృతిచెందాడు. కిశోర్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు సీఐ వెంకటరత్నం చెప్పారు.

జ్వరంతో ఐదేళ్ల బాలిక మృతి



అష్విత(ఫైల్)

మొగుళ్లపల్లి(భూపాలపల్లి): జ్వరంతో ఐదేళ్ల బాలిక మృతిచెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ముల్కలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం ముల్కలపల్లికి చెందిన తాళ్లపల్లి కుమార్ రజిత దంపతులకు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. కూతురు అష్వితకు(5) వారం రోజుల నుంచి జ్వరం రావడంతో వరంగల్‌లోని ఎంజీఎంకు తీసుకెళ్లారు. కాగా చికిత్స పొందుతూ అష్విత మంగళవారం మృతిచెందింది.

గుడుంబా మానేస్తే ఉపాధి కల్పిస్తాం

- వరంగల్ డివిజన్ ఎక్సైజ్ కమిషనర్ సురేష్
- 400 కిలోల బెల్లం స్వాధీనం
- 700 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్న బెల్లం, పటిక

మహాముత్తారం(మంథని): మారుమూల పల్లెల్లో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న గుడుంబా మహమ్మారిని తరిమేస్తే ఉపాధి కల్పిస్తామని వరంగల్ డివిజన్ ఎక్సైజ్ కమిషనర్ సురేష్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధికారులతో కలిసి మండలంలోని పెగడపల్లి, ప్రేమ్‌నగర్, మామిడిగూడెం గ్రామాల్లో దాడులు నిర్వహించి 700 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. అదేవిధంగా 400 కేజీల బెల్లంతోపాటు 50 కేజీల ఆలంను స్వాధీనం చేసుకొని సీజ్‌చేశారు. నాలుగు కేసులు నమోదుచేసి ఒకరిని తహసీల్దార్ ముక్తార్‌పాషా ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. అనంతరం పెగడపల్లిలో గుడుంబా విక్రేతలతో సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా గుడుంబా విక్రయించినట్లయితే వారి వివరాలు సేకరించి వారికి రేషన్ సరుకులతో పాటు ప్రభుత్వ పథకాలను నిలిపివేసేందుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో భూపాలపల్లి ఎక్సైజ్ ఈఎస్ శశిధర్ రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్‌సీ శ్రీనివాస్‌రావు, భూపాలపల్లి డీటీఎఫ్ సీఎల్ నర్సింహారెడ్డి, సీఎల్‌టీ శ్రీనివాస్‌రావు, ఎస్సైలు రాజు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో మహిళ మృతి

మొగుళ్లపల్లి(భూపాలపల్లి): ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య పరిస్థితి బాగాలేకపోవడంతో ఉరి వేసుకొని మెట్టుపల్లి గ్రామానికి చెందిన కోమురోజు మౌనిక (25) అనే మహిళ మృతిచెందింది. ఈ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మెట్టుపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మౌనికకు అదే గ్రామానికి చెందిన రాజుతో ఏడాది క్రితం వివాహమైంది. కాగా మౌనికి ఆరోగ్య పరిస్థితి బాగాలేకపోవడం, దానికి తోడు కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో మనస్తాపం చెందిన మౌనిక సోమవారం రాత్రి ఇంట్లో ఉన్న దూలానికి చీరతో ఉరి వేసుకుంది. మృతురాలి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చల్లా రాజు తెలిపారు.

సంక్షిప్తం

చెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి



కుమారస్వామి(ఫైల్)

ఖానాపురం(నర్సంపేట): చెట్టు పైనుంచి పడి ఓ వికలాంగ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన వరంగల్ రూరల్‌జిల్లా ఖానాపురం మండలంలోని పెద్దమ్మగడ్డలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలి పిన ప్రకారం ఖానాపురం గ్రామ శివారు పెద్దమ్మగడ్డకు చెందిన దివ్యాంగుడు మొలుగూరి కుమారస్వామి(45) ఇంటి సమీపంలోని ఓ చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేటలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి తండ్రి యాకయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దుడ్డెల గురుస్వామి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి మృతి

గోవిందరావుపేట(ములుగు): గోవిందరావుపేటలో జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామచంద్రపు ఈశ్వర్(13) చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం గోవిందరావుపేటలోని జాతీయరహదారి పక్కనే కోతులు రెండు వర్గాలుగా ఏర్పడి కొట్టుకుంటున్న క్రమంలో అదే ప్రాంతంలో ఉన్న ఈశ్వర్ భయపడి వాటి నుంచి తప్పించుకునేందుకు అకస్మాత్తుగా రోడ్డుపైకి వెళ్లడంతో రోడ్డుపై వెళ్తున్న మోటర్‌సైకిల్‌ను బలంగా ఢీకొట్టాడు. తలకు తీవ్ర గాయాలవడంతో అతడిని ముందుగా వరంగల్‌కు తరలించారు. వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతిచెందాడు.

ఇసుక లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

కాళేశ్వరం(మంథని): మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సిరొంచ తాలూకా చింతలపల్లి వద్ద తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం అప్పాజీపేటకు చెందిన జాడీ వెంకటేష్(40)ని మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని ఇసుక లారీ ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సిరొంచ సీఐ సూపే తెలిపిన ప్రకారం మృతుడు వెంకటేష్ సిరొంచలోని బంధువుల ఇంటికి వెళ్లి కాలినడకన కాళేశ్వరం వైపునకు వస్తుండగా చింతలపల్లి శివారులో గుర్తుతెలియని లారీ ఢీకొనడంతో వెంకటేష్ తల నుజ్జునుజ్జయి అక్కడిక్కడే మృతి చెందాడని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

బుధవారం
ఆగస్టు | 23 | 2017
సాక్షి

నోటీసులు అందుకున్న డీసీసీబీ డైరెక్టర్లు

పాలకమండలి రద్దయినట్లేనా.?

హన్మకొండ: వరంగల్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గాన్ని రద్దు చేస్తూ సహకార శాఖ కమిషనర్, రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్ జారీ చేసిన నోటీసులు పాలకవర్గ సభ్యులకు చేరాయి. నోటీసులు జారీ చేసి వారం రోజులు గడుస్తున్నందునా డీసీసీబీ పాలకవర్గం రద్దయినట్లు భావించాలా లేదా అనే సందేహంలో అధికారులున్నారు. నోటీసులు జారీ చేసి వారం రోజులు గడుస్తున్నా, చైర్మన్‌తో పాటు పాలకమండలి సభ్యులకు మంగళవారం నోటీసులు అందాయి. దీంతో పాలకమండలి సభ్యులకు నోటీసులు అందిన తేదీని పరిగణలోకి తీసుకోవాలా..? సహకార శాఖ కమిషనర్ నోటీసులు జారీ చేసిన తేదీని పరిగణలోకి తీసుకోవాలా..? అనే సందేహంలో డీసీసీబీ అధికార వర్గాలున్నాయి.

పోస్టుకార్డుపై సమస్య రాసి పంపిస్తే పరిష్కరిస్తాం

సీజీఆర్‌ఎఫ్ ఉత్తర తెలంగాణ చైర్మన్ కందుల కృష్ణయ్య



మాట్లాడుతున్న సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ కందుల కృష్ణయ్య

దుగ్గొండి(నర్సంపేట): విద్యుత్ సమస్యలు ఉంటే పోస్టుకార్డుపై సమస్యతో పాటు వినియోగదారుడి ఫోన్ నంబర్ రాసి పంపిస్తే వారికి ఫోన్ చేసి సమస్యను తెలుసుకుని పరిష్కరిస్తామని తెలంగాణ ఉత్తర విద్యుత్‌సంస్థ, విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక (సీజీఆర్‌ఎఫ్) చైర్మన్ కందుల కృష్ణయ్య అన్నారు. మండలంలోని గిర్నిబావిలోని కనిష్క ఫంక్షన్‌హాల్‌లో దుగ్గొండి, నల్లబెల్లి, నర్సంపేట మండలాల వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన వినియోగదారులు సమస్యలను ఏకరువు పెట్టారు. మినరల్ వాటర్‌ప్లాంట్లకు బిల్లులు ఎక్కువ వస్తున్నాయని మందపల్లి సర్పంచ్ లింగాల రమేష్, తొగర్రాయి ఎంపీటీసీ లావుడ్యా లలితాశ్రీనివాస్ ఫిర్యాదు చేయగా, మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇనుప కరెంట్ స్తంభాలు ఉండటం వల్ల విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే వాటిని తొలగించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి బుసాని రమేష్ వేదిక దృష్టికి తీసుకువచ్చారు. పలు మండలాల నుంచి వచ్చిన వినియోగదారులు తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, కరీంనగర్ పాత జిల్లాల పరిధిలో నూతనంగా ఏర్పడిన 10 జిల్లాల పరిధిలో పరిష్కార వేదిక పనిచేస్తుందన్నారు. వినియోగదారులకు ఎలాంటి సమస్యలున్నా పోస్టుకార్డుపై తమ సమస్యను రాసి హన్మకొండ నక్కలగుట్టలో గల తమ కార్యాలయానికి పంపాలన్నారు. నేరుగా తన ఫోన్ నంబర్ 9440811299లో సంప్రదించి అయినా సమస్యలు చెప్పవచ్చన్నారు. వేదికలో ఉన్నతాధికారులు చరణ్‌దాస్, ఈశ్వరయ్య, ఆనందరావు, అనిల్‌కుమార్‌రెడ్డి, నర్సంపేట ట్రాన్స్‌కో డీఈ విజయ్, ఏడీఈ కన్న రాజు, దుగ్గొండి, నర్సంపేట, నల్లబెల్లి ఏఈలు శ్రీధర్, శ్రీనివాస్, నర్సింహులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు అపార అవకాశాలు

సీఐటీడీ డిప్యూటీ డైరెక్టర్ సనత్‌కుమార్



మాట్లాడుతున్న సనత్‌కుమార్

న్యూశాయంపేట: ప్రభుత్వ రంగంలో మినీ మేజర్ ప్రాజెక్టులు చేయుటకు ఇంజనీరింగ్ విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, విద్యార్థుల్లో నైపుణ్యతను అభివృద్ధి పరిచేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులో ఉంచామని సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.సనత్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఖిలావరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి విద్యాసంస్థల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం–ఉత్పత్తి అనే అంశంపై ఒకరోజు సదస్సుల్లో పాల్గొని మాట్లాడారు. ఎంఎస్‌ఎంఈ సంస్థల ఆధ్వర్యంలో ఇచ్చే శిక్షణలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎన్‌సీ, మిషన్స్, ఆటోమేషన్, పిఎల్‌సి, మెకట్రానిక్స్ అంశాలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వాగ్దేవి ఇంజనీరింగ్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ డాక్టర్ కే.ప్రకాశ్, డాక్టర్ ప్రసాదరావు, అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ ఎస్ఎస్‌వీఎన్ శర్మ, కన్వీనర్ రాజు, ప్లేస్‌మెంట్ అధికారి బర్కత్, అధ్యాపకులు రాజేషన్, గోపాల్, హరికృష్ణ, హెచ్‌ఓడీలు విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు 'వన్ స్టాప్ సెంటర్'

కాజీపేట అర్బన్: మహిళలు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేసేందుకు మేమున్నామంటూ ప్రభుత్వం భరోసానందించి ఇప్పటికే షీటీంలను, 181 సేవలను అందిస్తుంది. రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ మరో అడుగు ముందుకేసి వినూత్నంగా అన్ని సేవలను ఒకేచోట అందించేందుకు వన్ స్టాప్ సెంటర్‌ను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపడుతుంది.

సెప్టెంబర్‌లో ప్రారంభం..

గృహ హింసా, లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ప్రమాదాల భారిన పడిన మహిళలకు విద్యా, వైద్యం, పునరావాసం అందించేందుకు వన్ స్టాప్ సెంటర్‌ను రూపొందించి సెప్టెంబర్ నుంచి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికారులు చొరవ చూపుతున్నారు. ప్రస్తుతం వరకట్న వేధింపులకు, గృహహింసా, భార్యభర్తల మధ్య సమన్వయ లోపంతో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ మహిళా పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. సర్వోదయ స్వచ్ఛంద సంస్థ కుటుంబాలను విచ్ఛిన్నం కాకుండా భార్యభర్తలకు కౌన్సెలింగ్ అందిస్తున్నారు. మహిళల సమస్యలను పరిష్కరిస్తున్న స్వచ్ఛంధ సంస్థ సౌజన్యంతో వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

హలో సాక్షి..
రేగొండ 9866962441
భూపాలపల్లి : 9603507878
మొగుళ్లపల్లి 9603143228
కోల్‌బెల్ట్ 9440847165
టేకుమట్ల 9949965364
చిట్యాల 9705346391
గణపురం 9866754739

సాక్షి జయశంకర్
మన భూపాలపల్లి
బుధవారం | ఆగస్టు | 23 | 2017



నిర్మాణానికి నిధుల గ్రహణం

- ఆగిపోయిన కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులు
- స్పీకర్, కలెక్టర్ చొరవ తీసుకోవాలని వేడుకోలు


బేస్‌మెంట్ లెవల్‌లో నిలిచిపోయిన నిర్మాణ పనులు

చిట్యాల: వెంకట్రావుపల్లి(సి) గ్రామం అంబేద్కర్ కాలనీలో మంజూరైన అంబేద్కర్ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి నిధుల, నిర్లక్ష్యం గ్రహణం పట్టుకుంది. భవన నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. కమ్యూనిటీహాల్ మంజూరైందనే కాలనీవాసుల ఆశలు, ఆనందం మధ్యలో ఆవిరైపోయాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మూడేళ్ల క్రితం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మంజూరైంది. నిర్మాణానికి రూ.2.50 లక్షల నిధులు మంజూరు చేశారు. ఆ నిధులు బేస్‌మెంట్, ఫిల్లర్లకే సరిపోవడంతో సదరు కాంట్రాక్టర్ చేసేదేమీ లేక చేతులెత్తేశాడు. దీంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం నేడు ప్రశ్నార్థకంగా మారింది.

ఫంక్షన్లకు ఇక్కట్లు..

అంబేద్కర్ కాలనీలో శుభకార్యాలు ఇరుకైన ఇళ్లలో ఇబ్బందుల మధ్య జరుపుకుంటున్నారు. సభలు, సమావేశాలు సీసీ రోడ్లపైన నిర్వస్తూ.. కాలనీవాసులు వాపోతున్నారు. జిల్లా అధికారులు ఎన్నోసార్లు కమ్యూనిటీ హాల్ భవనం మంజూరు చేసినట్లు చెబుతున్నారు. మంజూరు చేసిన అధికారులు సరిపడా నిధులు మంజూరు చేయకపోవడంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు, స్పీకరు స్పందించి మరో రూ.5లక్షల నిధులు మంజూరు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పట్టించుకోవడం లేదు



కాలనీలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మంజూరైందని చాలా సంతోషించాం. నిర్మాణ పనులు చేస్తుంటే ఇక ఫంక్షన్లు చేసుకోవడానికి ఇబ్బందులు ఉండవని అనుకున్నాం. కానీ తక్కువగా నిధులు మంజూరు చేయడంతో నిర్మాణం ఆగిపోయింది. అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదు.

- పుల్ల సుమన్, యూత్ కోశాధికారి

బాబోయ్ కుక్కలు



భూపాలపల్లి అర్బన్: రేగొండంలోని జగ్గయ్యపేటలో కుక్కలు ఎక్కువగా ఉన్నాయి. బాటసారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పిచ్చి కుక్కలు ఎక్కువగా ఉండటంతో గ్రామస్తులు బయటకు వెళ్లడానికి భయపడుతున్నారు. **పంపినవారు: ఆశబోయిన శ్రీనివాస్**

వాట్సప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి, సమస్య పరిష్కారానికి'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్: 9533728871

న్యూస్ బాక్స్

పీఆర్‌టీయూతోనే సమస్యల పరిష్కారం

రేగొండ: పీఆర్‌టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మందల రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రభు త్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన పీఆర్‌టీయూ మండలస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆలూరి రమేష్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణమూర్తి, అసోసియేట్ అధ్యక్షుడిగా భిక్షపతి, మహిళ ఉపాధ్యక్షురాలిగా శివరంజని, కార్యదర్శిగా సూదం సాంబమూర్తి, మహిళ కార్యదర్శిగా గీతారాణి ఎన్నికైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకన్న, వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, కార్యకర్తలు కోరె భిక్షపతి పాల్గొన్నారు.

ధర్మవాహిని గణేష్ ఉత్సవ కమిటీ

భూపాలపల్లి: భూపాలపల్లి పట్టణ ధర్మవాహిని గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా నగర పంచాయతీ చైర్‌పర్సన్ బండారి సంపూర్ణరవి, గౌరవ సలహాదారులుగా మేకల సంపత్‌కుమార్, మందల రవీందర్‌రెడ్డి, చెరకుతోట శ్రీరాములు, దుర్శనపెల్లి రాంగోపాల్‌రావు, గౌరవ సభ్యులుగా బడితల సమ్మయ్య, కొక్కుల తిరుపతి, అప్పాని శ్రీనివాస్, ముంజాల రవీందర్, అధ్యక్షుడిగా పైడిపెల్లి రమేష్, ఉపాధ్యక్షులుగా యాళ్ల సురేందర్, మారెల్ల సేనాపతి, ప్రధాన కార్యదర్శిగా తాటి వెంకన్న, కార్యదర్శులుగా వందేమాతరం సంజీవరావు, లీలాసన్ శంకర్, కొండపర్తి రవీంద్రాచారి, రామగిరి సదానందం, ప్రచార కార్యదర్శులుగా పైండ్ల తిరుపతి, వేశాల రవీందర్‌ను ఎన్నుకున్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలి

రేగొండ: మండలంలో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా సాగాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హింగె మహేందర్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అన్ని గ్రామాల్లో ప్రభుత్వ భూముల కేటాయించి నిరుపేదలకు ఇళ్లు నిర్మించే విధంగా చూడాలన్నారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షుడు కొలెపాక భిక్షపతి, మాచపాక రమేష్, అంకం రాజేందర్, తదితరులున్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఇదేం పని...


ప్రధానరహదారిపై పోసిన మట్టి, కంకర కుప్పలు

చిట్యాల: మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి(సి) గ్రామంలో సైడు కాల్వలు తవ్విన కాంట్రాక్టరు మట్టి, కంకర కుప్పలును ప్రధానరహదారిపై పోయించాడు. దీంతో వాహనదారులు ఇబ్బందులుపడుతున్నారు. రెండు రోజుల క్రితం పాఠశాలలకు వెళ్తున్న బాలుడిని ఆర్టీసీ బస్సు ఈ రోడ్డులో ఢీకొట్టింది. సైడు కాల్వల పనులు నిలిపివేసి కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నాడని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనులు పూర్తి అయ్యి నెల రోజులు దాటినా కుప్పలను తొలగించడం లేదని విమర్శిస్తున్నారు.

మంచి మనుషులు..


పండ్లు పంపిణీ చేస్తున్న సుధాకర్, నాయకులు

భూపాలపల్లి: అనాథ చిన్నారులకు ప్రతి ఒక్కరూ చేయూతనందించాలని పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి భీమనాధుని సత్యనారాయణ అన్నారు. సంఘం జిల్లా ప్రచారకార్యదర్శి కుసుమ సుధాకర్ కుమారుడు భానుతేజ పుట్టిన రోజును పురస్కరించుకొని పట్టణంలోని అమృత వర్షిణి అక్షర స్వచ్ఛంద సేవా సంస్థలోని అనాథ పిల్లలకు బియ్యం, కూరగాయలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు గోనె భాస్కర్, రంగు వెంకటేశ్వర్లు, తుల శ్రీనివాస్, సేవా సంస్థ నిర్వాహకులు కుసుమ శ్యాంప్రసాద్, శైలజ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఆర్‌టీఏ దాడులు నిర్వహించాలి



భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాల బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా పాఠశాలలు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణమే తనిఖీలు చేపట్టాలి.

- మద్దెల విజయ్, విద్యార్థి సంఘం నాయకుడు, భూపాలపల్లి

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ


చెక్కులను అందజేస్తున్న స్పీకర్

భూపాలపల్లి: వివిధ ప్రమాదాల బారినపడి చికిత్స పొందిన పది మంది లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి చేయూతనిచ్చింది. ఈ మేరకు ఆ చెక్కులను శాసన సభాపతి సిరికొండ మధుసూదనాచారి భూపాలపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ బండారి సంపూర్ణరవి, వైస్ చైర్మన్ ఎరుకల గణపతి, టీఆర్‌ఎస్ నాయకులు పైడిపెల్లి రమేష్, మారెల్ల సేనాపతి పాల్గొన్నారు.

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు –15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు–25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు–10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ– 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం–200 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం–230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్టం (రూ.)	కనిష్టం (రూ)
ఆర్ఎన్ఆర్	1800	1800
మొక్కజొన్న		
వ్యాపారస్తులు	1521	1412
పల్లికాయ	4150	2700
జనుములు	3012	3012
కందులు కొత్తవి	4242	3002
పెసర్లు	4825	2500
అలుచందలు(నల్లవి)	5200	5200
శనిగలు	6112	5912
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5200	4800
పసుపు(క్వింటాల్)		
కాడి	7270	6270
గోల	6880	6380
మిర్చి(క్వింటాల్)		
తేజ	5300	2000
వండర్‌హాట్	2500	1200
తాలు	1100	500

పాడి-పంట



పత్తి పంటను పరిశీలిస్తున్న సీనియర్ శాస్త్రవేత్త ఉమారెడ్డి



తేమ ఎక్కువకావడంతో వడలుతున్న పత్తి

వడలుతున్న పత్తి

- ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్, సీనియర్ శాస్త్రవేత్త రావుల ఉమారెడ్డి సూచనలు

హన్మకొండ:

మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి, మొక్క జొన్న, వరి, అపరాలు వంటి పంటలకు చాలా మేలు జరిగింద ని, అక్కడక్కడ బరువైన నేలల్లో పత్తి వడలిపోతుందని ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్, సీని యర్ శాస్త్రవేత్త రావుల ఉమారెడ్డి తెలిపారు. నల్ల రేగడి నేలల్లో నీరు వెళ్లే సౌకర్యం లేక పోవడంతో నేలల్లో తేమ అధికంగా ఉండి గాలి ప్రసరణ లేక పోషకాల లభ్యత కొరవడడం వంటి సమస్యలతో తాత్కాలికంగా పత్తి వడలిపోతున్నట్లు కనిపిస్తుందని వివరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆయన పలు పత్తి చేనులను పరిశీలించారు. వర్షాలు తగ్గి నేలఆరిన వెంటనే పత్తి మామూలు స్థితికి చేరుకుంటుందని తెలిపా రు. దీనిని తెగులుగా భావించవద్దని రైతులకు సూచించారు. రైతులు తెగులుగా భావించి క్రిమీ సంహారక మందులు పిచికారీ చేస్తున్నారని తెలి పారు. ఇది తేమకు సంబంధించిన సమస్య కాబట్టి ఎండ వచ్చే వరకు ఆగితే సరిపోతుందని తెలిపారు.

మొక్క బలహీన పడకుండా ఉండేందుకు లీటర్ నీటికి 10 గ్రాముల 19:19:19, 3 గ్రాముల ఆగ్రోమిన్ మాక్స్, 1 గ్రాం కార్బండిజం కలిపి మొక్కలపై పిచికారీ చేయాలని సూచించారు. పత్తి మొక్కలు వడలితే లీటర్ నీటికి 1 గ్రాము కార్బండిజం కలిని మొక్క మొదట్లో పోస్తే సరిపోతుందని వివరించారు.

పత్తిలో పిండినల్లి ఆశిస్తే లీటర్ నీటికి 2 మిల్లీ లీటర్ల ప్రొఫెనోఫాస్, 15 లీటర్ల నీటిలో 5 గ్రాముల సబ్బుపొడి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. తామర పురుగు, పేను బంక వంటి రసం పీల్చే పురుగుల నివారణకు లీటర్ నీటికి 2 మిల్లీలీటర్ల ఫిప్రోనిన్, లేదా 1.5 గ్రాముల ఎసిఫేట్ మందును, పచ్చదోమ ఉధృతి అధికంగా ఉంటే ఎకరానికి 800 గ్రాముల ప్లోనికావిడ్‌ను పిచికారీ చేయాలని వివరించారు. గులాబీ రంగు పురుగు ఉధృతి ఎక్కువగా లేదని అనవసరంగా క్రిమి సంహారక మందులు పిచికారీ చేయొద్దని రైతులకు సూచించారు. దీనికి బదులుగా వేపనూనే 5 మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు.

వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి

వ్యవసాయ శాస్త్రవేత్త విజయ భాస్కర్ రావు

ధర్మసాగర్(స్టేషన్‌ఘన్‌పూర్): వర్షపునీటిని పత్తి చేనుల్లో నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత్త విజయ భాస్కర్ రావు అన్నారు. ధర్మసాగర్ మండలం దేవునూరు, సోమదేవరపల్లి గ్రామాల్లో తెగులు సోకిన పత్తి పంటలను మంగళవారం వ్యవసాయశాఖ జేడీఏ ఉషాదయాళ్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షపు నీరు పత్తి చేనుల్లో నిల్వ ఉండటం వల్లే ఎండు తెగులు వంటి లక్షణాలు కలిగిన తెగులు సోకినట్లు ఆయన పేర్కొన్నారు. నష్ట నివారణ చర్యలుగా ఈ లక్షణాలు కలిగిన చేనులో పై మందుగా పాలీఫిడ్ 1 లీటర్‌కు 10 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. కింది మందుగా కాపర్ ఆక్సిక్లోరైడ్ ఒక లీటర్‌కు మూడు గ్రాములు లేదా కార్బండిజమ్‌ను వేర్లవద్ద తడిసే విధంగా వేయాలన్నారు.కార్యక్రమంలో ఏడీ కృష్ణారెడ్డి, ఎఓ ఎల్.పద్మ, రైతులు పాల్గొన్నారు.



సోమదేవరపల్లిలో తెగులు సోకిన పత్తిని పరిశీలిస్తున్న అధికారులు

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుడుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు వరంగల్ వాతావరణం

గరిష్టం కనిష్టం
35.6/24.8°
34.6/25.0

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక్:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 ఆర్జూ
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

‘మహా’ ఆకర్షణగా మట్టి విగ్రహాలు

- వినాయక విగ్రహాల తయారీతో ఉపాధి పొందుతున్న సిరోంచ వాసులు
- చెన్నూర్, కాటారం, మహదేవపూర్ భక్తుల కొనుగోళ్లు
- అంతర్రాష్ట్ర వంతెన పూర్తికావడంతో పెరుగుదల


తయారవుతున్న విగ్రహాలు


మట్టి విగ్రహాలకు వాటర్ కలర్ స్ప్రే చేస్తున్న తయారీదారుడు

కాళేశ్వరం(మంథని):

తెలంగాణ సరిహద్దు మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సిరొంచా వాసులు తయారు చేస్తున్న వినాయక మట్టి విగ్రహాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ విగ్రహాలను కొనుగోలు చేసేందుకు భక్తులు పోటీ పడుతున్నారు. దీంతో సహజ సిద్ధమైన ఒండ్రుమట్టితో తయారు చేస్తున్న ఈ విగ్రహాలకు అధిక డిమాండ్ నెలకొంది. సిరొంచాకు చెందిన గొట్టెవార్ శంకరయ్య, పెద్దపల్లి రంజీత్ ప్రతి సంవత్సరం వినాయక విగ్రహాలు, శారదదేవి, దుర్గామాత మట్టి విగ్రహాలు తయారు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు.

తయారీ ఇలా...

ఒండ్రు మట్టి, గడ్డి, కలపతో అర ఫీటు విగ్రహాలు మొదలుకొని 12 ఫీట్ల వరకు భారీ విగ్రహాలను వీరు రంజిత్, శంకరయ్య తయారు చేస్తున్నారు. తెలంగాణలోని మంచిర్యాల జిల్లా చెన్నూర్, కాటారం, మహదేవపూర్ మండలాలతో పాటు సిరొంచా తాలూకా పరిధిలోని 130 గ్రామాల వాసులు వీటిని విక్రయించేందుకు ఇక్కడికి వస్తున్నారు. రూ.100 నుంచి మొదలుకొని రూ. 26వేల వరకు ఈ విగ్రహాలను విక్రయిస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణ

ప్లాస్టర్ ఆఫ్ పారీస్, ఇతర కెమికల్స్‌లో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణ కాలుష్యం జరగుతున్నందున సిరొంచా ఏరియాలో మట్టి విగ్రహాలకు అధికా ప్రాధాన్యం నెలకొంది. ఈ విగ్రహాలను వాటర్ కలర్, పుట్టితో ఆకర్షణ తీర్చిదిద్దడంతో అవి భక్తులను ఆకట్టుకుంటున్నాయి. దాదాపు నెల రోజుల ముందు నుంచే భక్తులు ఈ విగ్రహాలను కొనుగోలు చేసేందుకు ఆర్డర్లు ఇస్తుంటారు.

20 ఏళ్లుగా తయారు చేస్తున్నాం



నేను 20 ఏళ్లుగా మట్టితోనే విగ్రహాలు తయారు చేస్తూ ఉపాధి పొందుతున్నాం. ముగ్గురు పనివాళ్లతో ఈ సీజన్‌లో లక్షకు పైగా లాభాలు ఆర్జిస్తున్నాం. ఒండ్రుమట్టితో విగ్రహాలు తయారు చేయడంతో పర్యావరణం కలుషితం కాదు.

- గొట్టెవార్ శంకరయ్య

కొనుగోళ్లు పెరిగాయి



అంతర్రాష్ట వంతెన పూర్తికావడంతో మహదేవపూర్, కాటారం నుంచి భక్తులు వచ్చి విగ్రహాలు కొనుగోలు చేస్తున్నారు. ఇద్దరు పనివాళ్లకు జీతాలు పోను రూ.లక్షకు పైగా సంపాదిస్తాం. మిగతా సమయంలో కుమ్మరి పనిచేస్తాం. ఈసారి 11 ఫీట్ల మట్టి విగ్రహం తయారు చేశా. 20వేలకు పైగా రేటు ఉంటుంది.

- పెద్దపల్లి రంజిత్

నిరుద్యోగులకు గొప్ప అవకాశం: జేసీ


మాట్లాడుతున్న జేసీ అమయ్‌కుమార్

భూపాలపల్లి: ఏజెన్సీ ప్రాంతంలోని నిరుద్యోగులకు కలెక్టర్ ఆకునూరి మురళి గొప్ప అవకాశం కల్పిస్తున్నారని జేసీ అమయ్‌కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో గిరిజన నిరుద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నిరుద్యుగులను భాగస్వాములను చేయడం అభినందనీయమన్నారు. డబుల్‌బెడ్‌రూమ్, ఇతర అభివృద్ధి పనుల్లో భాగంగా ఐటీడీఏ ఆధ్వర్యంలో 30 శాతం పెట్టుబడి పెడితే 70శాతం సబ్సిడీ లభిస్తుందన్నారు. నిరుద్యోగ యువకులు తమకు ఆసక్తి ఉన్న ప్రాంతాల్లో పనులు నిర్వహించేందుకు దరఖాస్తులు సమర్పించాలని జేసీ సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌లాల్, టూబీహెచ్‌కే ప్రత్యేకాధికారి కృష్ణమాచారి, జేడీఎం కొండల్‌రావు పాల్గొన్నారు.

విధుల్లో నిరక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు

ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు

ఏటూరునాగారం: గిరిజన పాఠశాలల హెచ్‌ఎంలు, వార్డెన్లు విధులను నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు అన్నారు. జిల్లాలోని 37 గిరిజన ఆశ్రమ పాఠశాలలు, 12 గిరిజన వసతి గృహాల వార్డెన్లు, హెచ్‌ఎంలతో మంగళవారం ఐటీడీఏలో ఆయన సమీక్ష నిర్వహించారు. పీఓ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, విద్య అందించాలన్నారు. సీఆర్‌టీలను నియమించుకొని బోధన కొనసాగించాలన్నారు. విద్యార్థినులు హాస్టళ్లలో మహిళా వార్డెన్లు, ఉద్యోగులను నియమించుకోవాలన్నారు. నోటు బుక్కులు, పాఠ్యపుస్తకాలు, తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. విద్యార్థులకు తెలసేలా మెనూ చాట్‌ను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థుల ఆదార్ కార్డుల ఎన్‌రోల్‌మెంట్ పనులపై ఆరా తీశారు. కాంటింన్‌జెంట్ వర్కర్ల వివరాలను ఆన్‌లైన్ పొందు పర్చాలని, ఆన్‌లైన్‌లో ఉన్న వారికే వేతనాలు వస్తాయని పేర్కొన్నారు. వార్డెన్లు, హెడ్మాస్టర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని జీసీసీ మేనేజర్ చందర్‌లాల్ వార్డెన్లకు సూచించారు. డీటీడీఓ ఎర్రయ్య, ఏటీడీఓ క్షేత్రయ్య, ఏఓ వసంత రావు, ఏఎంఓ వాగ్య, వార్డెన్లు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

మొక్కలే మానవాళికి జీవనాధారం

స్పీకర్ మధుసూదనాచారి


వనప్రేమి ఎల్లయ్యను సన్మానిస్తున్న స్పీకర్

చిట్యాల(భూపాలపల్లి): మొక్కలే మానవాళికి జీవనాధారమని, అమ్మ నవమాసాలు మోసి మనిషికి జన్మనిస్తే మొక్కలు వృక్షాలుగా మారి ప్రాణావాయువునిచ్చి కాపాడుతాయని శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మండలంలోని చల్లగరిగె ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో స్పీకర్ పాల్గొని మొక్కలు నాటారు. ఎంఈఓ కోడెపాక రఘుపతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 40 లక్షల మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 30 లక్షలు పూర్తయ్యాయన్నారు. అశోకచక్రవర్తిని సీఎం కేసీఆర్ స్ఫూర్తిగా తీసుకొని హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. హైస్కూల్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

వనప్రియుడు ఎల్లయ్యకు సన్మానం

చల్లగరిగె హైస్కూల్ ఆవరణలో 485 మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్న దూడపాక ఎల్లయ్యను స్పీకరు సన్మానించారు. అందరూ ఎల్లయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

విద్యార్థులకు నగదు అందజేత

మొక్కల ప్రాధాన్యాన్ని వివరించేలా విద్యార్థులు, ప్రవళిక, నరేంద్రవర్ధన్ రాసి పాడిన పాటలు స్పీకర్‌ను ఆకట్టుకున్నాయి. ప్రవళికకు రూ.1116, నరేంద్రవర్ధన్‌కు రూ.516 నగదును స్పీకరు అందజేశారు. డీఎఫ్ఓ కిరణ్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ త్రివిక్రమ రావు, సింగిల్ విండో చైర్మన్ కర్రె అశోక్‌రెడ్డి, సర్పంచ్ మమత తదితరులు పాల్గొన్నారు.

రైతు సమగ్ర సర్వేను వేగవంతం చేయాలి


కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డీఏఓ అనురాధ

ములుగు: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు సమగ్ర సర్వే ఆన్‌లైన్ ప్రక్రియను వ్యవసాయ అధికారులు వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ కమిషనర్ జగన్నాథం, కార్యదర్శి పార్థసారథి సూచించారు. మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు వారు సూచనలు ఇచ్చారు. డీఏఓ అనురాధ ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొని జిల్లా వివరాలను కమిషనర్‌కు వెలడించారు. మండలకేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి మునుకుంట్ల సంతోష్, ఏఈఓ పల్లె మోహన్‌తో కలిసి ఆమె కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో పత్తి విస్తీర్ణం పెరిగిందని ప్రస్తుత పరిస్థితిపై ఆమె వారికి వివరించారు. కాన్ఫరెన్స్ అనంతరం డీఏఓ అనురాధ మాట్లాడుతూ ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలతో పత్తి మొక్కలు వడలి పోతున్నాయని, రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తే సమస్య పరిష్కారమవుతుందన్నారు. రైతులు తమ సాగు వివరాలను వ్యవసాయ అధికారులకు అందించాలన్నారు. రైతుల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. ఈ నివేదికల ఆధారంగానే సాగుపై ప్రభుత్వ ఒక అంచనాకు వస్తుందన్నారు.

మొక్కల సంరక్షణపై దృష్టి సారించాలి

భూపాలపల్లి: మొక్కల సంరక్షణ, జియో ట్యాంగింగ్, హరిత రక్షణ దళాలు తదితర ఏర్పాట్లపై దృష్టి సారించాలని అటవీ, పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి రజీత్‌కుమార్ సూచించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి హరితహారం పురోగతిపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. లక్ష్యం పూర్తిచేయని కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ నాటికి లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ మురళి మాట్లాడుతూ.. జిల్లాలో నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేస్తున్నామని, అధిక శాతం మొక్కలను అటవీ ప్రాంతంలో నాటామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అటవీశాఖ అధికారి రవికిరణ్, జిల్లా పంచాయతీశాఖ అధికారి చంద్రమౌళి పాల్గొన్నారు.

ఏజెన్సీలో ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలి

ఏటూరునాగారం(ములుగు): గిరిజనులకు నష్టం కలగకుండా ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పులిశె బాలకృష్ణ, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యలో టీచర్ల నియామకాలు చేపట్టడం ద్వారా గిరిజనేతరులు లబ్ధిపొందే అవకాశం ఉందన్నారు. దీని అమలును అడ్డుకుంటామన్నారు. ఏజెన్సీలో ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలిని వారు డిమాండ్ చేశారు. నాయకులు పొడెం శోభన్, కిషోర్ పాల్గొన్నారు.

నూతన మెనూ అమలు చేయాలి

వెంకటాపురం(కె): సంక్షేమ హాస్టళ్లలో ప్రభుత్వం సూచించిన కొత్త మెనూను అమలుచేయాలని ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పూనెం రామచందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లక్ష్మీనగరం బాలుర, చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలను ఏవీఎస్‌పీ బృందం సందర్శించింది. ఆయన మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు నోటు పుస్తకాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోరం ప్రసాద్, ఉయిక గోపి, తాటి లక్ష్మణ్, సర్వేశ్వరరావు ఉన్నారు.

సీపీఎస్ రద్దు నిరసనకు మద్దతు

మొగుళ్ళపల్లి(భూపాలపల్లి): సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉద్యోగులు సెప్టెంబర్ 1న చేపట్టనున్న సాముహిక నిరసనకు డీజీటీయూ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని ఆ సం ఘం జిల్లా అధ్యక్షుడు ఒనపాకల కుమారస్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో ని ర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2004 సెప్టెంబర్ 1 తర్వాత విధుల్లో చేరిన ఉద్యోగులను ప్రభుత్వం సీపీఎస్ విధానంలోకి తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధమన్నారు.

బుధవారం ఆగస్టు | 23 | 2017 సాక్షి

కళ

వావ్.రాజ్‌నాయక్



రికార్డు సెంటర్‌లో పాట పాడుతున్న రాజ్‌నాయక్

రచయిత, గాయకుడిగా రాణిస్తున్న గిరిపుత్రుడు

- సామాజిక చైతన్యంపై ఆల్బమ్స్
- తెలంగాణ ఉద్యమంలోనూ గళం విప్పిన రాజ్

కళలు, కళాకారులకు పుట్టినిల్లుగా విరాజిల్లుతున్న చిట్యాల మండలంలో మరో గిరిపుత్రుడు వికసిస్తున్నాడు. ఆయన పాట విన్న వారెవరైనా సరే.. వావ్ అనాల్సిందే.. భక్తిపాటలతో మొదలైన ఆయన స్వర ప్రస్థానం.. సామాజిక చైతన్యం వైపు అడుగులు వేసింది. ఇందుకు ఎన్నో ఆల్బమ్స్ కూడా రూపొందించాడు. సుమధుర స్వరాలతో పల్లెను పరవశింపజేస్తున్న అందుకుతండాకు చెందిన కళాకారుడు బానోత్ రాజ్‌నాయక్‌పై 'సాక్షి' ప్రత్యేక కథనం..

– చిట్యాల (భూపాలపల్లి)

చిట్యాల మండలంలోని అందుకుతండాకు చెందిన బానోత్ రాజ్‌నాయక్ తన పాటల మాధుర్యంతో అందరినీ ఆకట్టుకుంటున్నాడు. పదేళ్లుగా భక్తిపాటలతో పాటు జానపద గేయాలు, స్వీట్‌హార్ట్ సినిమాకు పాట రాసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్నాడు.

కుటుంబనేపథ్యం

అందుగుతండా గ్రామానికి చెందిన బానోత్ ఈరమ్మ–వాల్యానాయక్ దంపతులకు ముగ్గురు కుమారులు. అందులో చిన్న వాడైన రాజ్‌నాయక్ తండాలో 7వ తరగతి వరకు చదువుకున్నాడు. విద్యార్థి దశ నుంచి పాటలు రాయడం, పాడడంపై ఆసక్తిని పెంచుకున్నాడు. పల్లె పదాలను తనదైన శైలీలో రాస్తూ కళాకారుడిగా రాణిస్తున్నాడు.

భక్తి పాటలతో...

రాజ్‌నాయక్ భక్తిపాటలతో పాడడం ప్రారంభించాడు. 'ఎందున్నావో బ్రహ్మయ్యా.. నన్నెందుకు పుట్టించినవయ్యా..' అనే పాట ఎంతో మందిని ఆకట్టుకుంది. అలాగే 'వెంకన్న.. వెంకన్న.. ఏడు కొండలవాడా..' అనే పాట ఆయనకు మంచి గుర్తింపు తెచ్చింది. ఇలా 20 భక్తిపాటలను తన స్వంత డబ్బులతో రెండు ఆల్బమ్స్ చేయించాడు. సినీ ఇండస్ట్రీస్‌లో రెండేళ్ల పని చేశాడు. అలాగే ఆకాష్ హీరోగా నటించిన క 'స్వీట్ హార్ట్' సినిమాలో 'ఆమె పుట్టిన తరువాతే అందం పుట్టిందని..' రాసిన పాట సినీ పరిశ్రమలో గుర్తింపు తీసుకోచ్చింది.


మద్యం పాటలో మరింత గుర్తింపు...

యువత మద్యం తాగుతూ వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్న సంఘటనలపై 'మత్తులో మునిగితిరా..ఓ రామా.. గమ్మత్తుగా ఉందిరా.. ఇల్లే మరిచితీరా ఓ రామా బారే ఇల్లాయేరా..' అనే పాట మంచి గుర్తింపు తెచ్చింది. ఈ పాటను నచ్చిన పరకాల ఎస్సై సుధాకర్ యువతతో టెలిఫిలిమ్ తీయించారు. ఇటీవల భూపాలపల్లిలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో డీఎస్పీ శ్రీనివాస్ ఈ పాటను ప్రజల్లోకి తీసుకెళ్లి రాజ్‌నాయక్‌ను అభినందించారు. అలాగే వచ్చే బతుకమ్మ పండుగకు కూడా పాటలు రాసి ఆల్బమ్ తీస్తున్నట్లు రాజ్ నాయక్ తెలిపారు.





ఆల్బమ్‌ను ఆవిష్కరిస్తున్న గాయకుడు వడ్లకొండ అనిల్‌కుమార్ (ఫైల్)



ప్రోత్సాహం కరువైంది...

స్వరాష్ట్ర స్వప్నం కోసం జరిగిన తెలంగాణ ఉద్యమంలో నేనూ పాల్గొన్న. నా పాటలతో ఎంతో మందిని చైతన్య పరిచాను. రచయిత, గాయకుడిగా రాణిస్తున్నా ప్రభుత్వాలు, అధికారులు ప్రోత్సహించడంలేదు. ప్రస్తుతం కుటుంబపోషణ కోసం ఫొటోస్టూడియో పెట్టుకున్నా. కష్టతరంగా కాలం గడుపుతున్నా. ఇప్పటికైన పాలకులు, అధికారులు తనను గుర్తించాలి.

– బానోత్ రాజ్‌నాయక్, కళాకారుడు

- అధికారులకో న్యాయం.. కార్మికులకు మరో న్యాయం
- చేయని తప్పులకు కార్మికులకు కఠిన శిక్ష
- తప్పుచేసిన అధికారులను వెనకేసుకొస్తున్న వైనం
- మండిపడుతున్న కార్మిక సంఘాలు

ఆర్టీసీ ద్వంద్వ నీతి

ఈ ప్రగతి చక్రం ముందుకు కదులాలంటే డ్రైవర్, కండక్టర్, పటిష్టమైన మెకానిక్‌లు అవసం. ఇలాంటి కింది స్థాయి ఉద్యోగులే ఆర్టీసీకి పునాది. కానీ వీరి పట్ల అటు యాజమాన్యం, ఇటు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చిన్నచిన్న పొరపాట్లు, చేయని తప్పులకు బలి చేస్తూ వారి కుటుంబాలను వీధి పాలు చేస్తున్నారు. ఇక మరో వైపు ఎంత పెద్ద తప్పులు చేసినా కొందరు పైస్థాయి అధికారులపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. ఆర్టీసీలో కొనసాగుతున్న ఈ ద్వంద్వ నీతిపై కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి.

హన్మకొండ : ఆర్టీసీ వరంగల్ రీజియన్‌లో ద్వంద్వ నీతి కొనసాగుతోంది. చిన్నచిన్న పొరపాటు, చేయని తప్పులకు కార్మికులకు పెద్ద శిక్షలు వేస్తున్న యాజమాన్యం, తప్పు చేసిన అధికారులను మాత్రం వెనకేసుకొస్తోందని తెలుస్తుంది. ఇందుకు ఈ ఘటనలే ఉదాహరణగా చెప్పవచ్చు..

నిధుల దుర్వినియోగం...

ఆర్టీసీ వరంగల్ రీజియన్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ అక్రమాలకు పాల్పడ్డారు. అక్రమాలపై విచారణ జరిపించారు. విచారణలో వాస్తవాలను సాక్షులు విచారణాధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఇలా మూడేళ్ల గడుస్తున్న ఆ అసిస్టెంట్ మెకాని కల్ ఇంజినీర్‌పై ఇప్పటి వరకు ఎలాం టి క్రమ శిక్షణ చర్యలు తీసుకోలేదు.

ఈయన వరంగల్ రీజియన్‌లో పని చేస్తున్న నాటి నుంచి జిల్లా కేంద్రం దాటి బయట డిపోలకు వెళ్లలేదు. ఆర్టీసీ బస్సులు స్వల్ప ప్రమాదాలు జరిగినప్పుడు డ్యామేజీ అయితే ఆ ఖర్చును ఇతర వాహనాల నుం చి డ్యూటీలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్ నష్టాన్ని వసూలు చేసి డిపోలో అప్పగిస్తారు. ఆ సొమ్మును సదరు అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ ఆర్టీసీ ఖాతాలో జమ చేయకుండా సొంతానికి వాడుకున్నారు. వేలల్లో దుర్వినియోగం జరిగినా అధికారి కావడంతో క్రమ శిక్షణ చర్యలకు అతీతురాలయ్యారు.


టిమ్ బాధితుడు...

పరకాలకు చెందిన డ్రైవర్ వన్‌మ్యాన్ సర్వీసు డ్యూటీ చేస్తున్నాడు. ఈ సర్వీసు భూపాలపల్లి నుంచి హైదరాబాద్‌కు వెళ్తుంది. టిమ్ సర్వీస్ కావడంతో బస్సు నడుపుతూనే డ్రైవర్ టికెట్లు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ క్రమంలో హన్మకొండకు చేరుకోగానే హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు బస్సు ఎక్కారు. వీరికి టిమ్ ద్వారా టికెట్లు ఇచ్చారు. అయితే టిమ్‌లో నుంచి వచ్చిన టికెట్‌పై ప్రింట్ రాకపోవడంతో ఖాళీగా ఉన్న టికెట్‌పై హన్మకొండ టు హైదరాబాద్ అని రాసి ప్రయాణికులకు ఇచ్చారు. సాధారణంగా టికెట్‌పై ప్రింట్ రాకున్న టిమ్‌లో రికార్డు అవుతుంది. డ్రైవర్ అలాగే భావించారు. బస్సు జనగామ చేరుకున్నాక ప్రయాణికులు ఎక్కగానే టికెట్లు జారీ చేశాడు డ్రైవర్. సీట్లు ఖాళీ లేవని చెప్పడంతో ఖంగుతిన్న డ్రైవర్ టికెట్లు పరిశీలించాడు. అప్పుడు అతడికి తాను ఇచ్చిన ఖాళీ టికెట్లు టిమ్‌లో రికార్డు కాలేదని తెలిసి వారికి మరోసారి టికెట్లు జారీ చేశాడు. తర్వాత ఈ బస్సును టీటీఐలు తనిఖీ చేశారు. టిమ్‌లో తేడా ఉన్నట్లు గుర్తించిన అధికారులు డ్రైవర్ అవకతవకలకు పాల్పడ్డారని భావించి కేసు బుక్ చేశారు. దీంతో ఆ డ్రైవర్‌ను అధికారులు సర్వీస్ నుంచి రిమూవల్ (తొలగించారు) చేశారు.

మరో ఘటన...

ఇక హన్మకొండలోని మరో డిపోలో పని చేస్తున్న ఓ అసిస్టెంట్ మెకానిక్ ఇంజినీర్ కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పారిశుద్ధ్య కాంట్రాక్టర్ల పట్ల ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. తన అనుకూలమైన వారికి పనులు అప్పగించడానికి టెండర్‌లో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్‌ను వేధింపులకు గురి చేసి పనుల నుంచి తప్పుకునేల చేశాడనే ఆరోపణలు ఉన్నాయి. ఇక సదరు కాంట్రాక్టర్‌కు రావాల్సిన డిపాజిట్ సొమ్ము వాపస్ ఇవ్వడానికి కాళ్లు అరిగేల తిప్పుకుంటున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇలాంటి అధికారులకు కొందరు డివిజనల్ స్థాయి అధికారులు గాడ్‌ఫాదర్లుగా వ్యవహరిస్తూ వెనుకేసుకు వస్తున్నారని, వీరికి శిక్షలు పడకుండా కాపాడుతున్నారనే కార్మికులు గుసగుసలాడుతున్నారు.

పై ఉదాహరణలను పరిశీలిస్తే అధికారులు.. అధికారులు ఒక్కటేనని, వారు తప్పులు చేసినా, నిధుల దుర్వినియోగానికి పాల్పడినా వారిపై ఎలాంటి శిక్షలు విధించరు. కార్మికులు చిన్న పొరపాటు చేసినా, మిషన్ల సాంకేతిక లోపంతో జరిగినా దానికి పెద్ద శిక్షలు అనుభవించాల్సిందే. ఆర్టీసీ అధికారులు ద్వంద్వ నీతికి ఇది నిదర్శనం. కార్మికుల పట్ల అధికారులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఆర్టీసీ కార్మిక సంఘాలు ఇప్పటికే మొత్తుకుంటున్నాయి. అధికారులకు ఒక న్యాయం, కార్మికులకు మరో న్యాయంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. చేయని తప్పులకు కార్మికులను వీధి పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. వేల రూపాయలు సంస్థకు చెల్లించకుండా సొంతానికి వాడుకున్న అసిస్టెంట్ మెకానిక్ ఇంజినీర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నాన్చివేత ధోరణి అవలంబిస్తున్నా అధికారులు.. చేయని తప్పులకు, చిన్న చిన్న పొరపాట్లకు ఉద్యోగంలో నుంచి తొలగిస్తూ జీవించే హక్కును హరించి వేస్తున్నారని కార్మిక నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తప్పు చేసిన వారికి శిక్ష వేసే ముందు ఆర్టీసీ అధికారులు కార్మికుడితో పాటు ఆయనపై ఆధారపడిన కుటుంబాన్ని పరిగణలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని సంఘాలు కోరుతున్నాయి.



భారీ ప్రమాదాలు
తీవ్ర గాయాలు
ఇతర ప్రమాదాలు
మరణాలు

సంఖ్యలకు ఇచ్చిన రంగుల ఆధారంగా..

గత ఐదేళ్లలో సింగరేణి కాలరీస్ సంస్థలో ప్రమాదాల వివరాలు

సింగరేణిలో బొగ్గు వెలికితీత కోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. ఐదు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలో 17 ఓపెన్ కాస్ట్ గనులు, 30 భూగర్భ గనులు ఉండగా, వీటిలో 56 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. యేటా 600 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాగించే ఈ సంస్థ ఆదాయం 2015–16లో రూ. 1066 కోట్లు.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బొగ్గు ఉత్పత్తి సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలో బీసీసీఎల్, సీసీఎల్, ఈసీఎల్, ఎంసీఎల్, ఎన్‌సీఎల్, ఎస్‌ఈసీఎల్, డబ్ల్యూసీఎల్, సీఎంపీడీఐతోపాటు నార్త్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ కంపెనీలు వివిధ రాష్ట్రాల్లో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నాయి.

ప్రమాదాల సింగరేణి!

- ★ అధునాతన పరికరాలు వినియోగించినా తగ్గని ప్రమాదాలు
- ★ కోల్ ఇండియా పరిధిలోని 8 కంపెనీల్లో తక్కువ ప్రమాదాలు
- ★ గడిచిన ఐదేళ్లలో ఏటా సగటున 10 మరణాలు
- ★ వందల సంఖ్యలో గాయాల పాలవుతున్న కార్మికులు
- ★ కోల్ ఇండియాలో ప్రతి 3 లక్షల మందిలో గాయాలైన వారు 0.2%
- ★ సింగరేణిలో ప్రతి 3 లక్షల మందికి 7 శాతానికి పైగా నమోదు




మంచిర్యాల నుంచి పోలంపల్లి ఆంజనేయులు:

సింగరేణి సంస్థలోని 30 భూగర్భ గనుల్లో 34వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, బొగ్గు ఉత్పత్తి యేటా 106 లక్షల టన్నులు. ఈ భూగర్భ గనుల్లో నుంచి బొగ్గును వెలికితీసే క్రమంలోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భూగర్భ గనుల్లో రూఫ్ వాల్, సైడ్ వాల్ ప్రమాదాలతోపాటు విషవాయువులు వెలువడడం, హాలేజ్ ప్రమాదాలు ఎక్కువ. వీటి నివారణకు సంస్థ అధునాతన టెక్నాలజీతో గత కొంతకాలంగా లాంగ్‌వాల్, కంటిన్యూయస్ మైనర్, బ్లాస్టింగ్ గ్యాలరీ, ఎస్టీఎల్, ఎల్‌హెచ్‌డీ పద్ధతులను వినియోగిస్తోంది. అయినా అడపాదడపా ప్రమాదాలు జరుగుతూ పదుల సంఖ్యలో కార్మికులు మరణిస్తుండగా, వందల సంఖ్యలో కార్మికులు గాయాలపాలై ఇంటికే పరిమితమవుతున్నారు.

సింగరేణి సంస్థలో భద్రత కోసం పాటిస్తున్న ప్రమాణాలు..

- ❒ సిమ్‌టార్స్, ఆస్ట్రేలియా కంపెనీ సహకారంతో సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టం అభివృద్ధిపై సింగరేణిలో శిక్షణ ఇప్పిస్తున్నారు.
- ❒ సేఫ్టీ వీక్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ కాంపిటేషన్స్‌ను కంపెనీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. అలాగే సేఫ్టీ కాన్ఫరెన్స్‌ల నిర్వహణ, బొగ్గు గనుల్లో భద్రతపై స్టాండింగ్ కమిటీ సూచనలను తీసుకోవడం, ట్రైపార్టీ భద్రతా సమీక్ష సమావేశాలు జరుపుతున్నారు.
- ❒ జియో టెక్నికల్ స్టడీస్‌కు అనుగుణంగా గనుల పైకప్పు ఏర్పాటు చేయడం.
- ❒ మైనర్, లాంగ్ వాల్ టెక్నాలజీస్‌ను ప్రవేశపెట్టి పనుల సమయంలో భద్రతను పెంచడం
- ❒ రెసిన్ క్యాప్సుల్ బోల్టింగ్‌ల కోసం రూఫ్ బోల్టర్స్‌ను ఏర్పాటు చేయడం
- ❒ అన్ని భూగర్భ గనుల్లో 'మెన్ సపోర్ట్ సిస్టమ్స్' ఏర్పాటు
- ❒ భూగర్భ గనుల్లో మిథేన్, కార్బన్ మోనాక్సైడ్ వాయువుల వల్ల ప్రమాదం జరగకుండా మానిటరింగ్ సిస్టం ఏర్పాటు.
- ❒ రాడార్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతను పర్యవేక్షించే దిశగా ఆలోచనలు చేయడం.



కళతప్పిన 'సాగరం'

కామారెడ్డి నుంచి సేపూరి వేణుగోపాలచారి:

వరుస కరువులతో అల్లాడిన ఇందూరు ప్రజల సాగు, తాగు నీటి కష్టాలను తీర్చేందుకు నిజాంల కాలంలో నిర్మించిన జలాశయం నిజాంసాగర్ ప్రాజెక్టు. సుమారు 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు తెలంగాణలోనే మొదటి బహుళార్థసాధక ప్రాజెక్టు. సాగర గర్భం నిండా పూడిక నిండడం, ఎగువన ఆనకట్టలు కట్టడంతో ఈ ప్రాజెక్టు జీవకళ కోల్పోతోంది. పూర్తిస్థాయిలో రెండు పంటలకు నీరందించలేకపోతోంది.

మంజీరా ఉపనదిపై నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామం వద్ద 1923లో ప్రారంభమైన నిజాంసాగర్ నిర్మాణం 1931లో పూర్తయింది. ప్రస్తుత కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలతోపాటు నిజామాబాద్ జిల్లాకు ప్రధాన నీటి వనరుగా ఈ ప్రాజెక్టు నిలుస్తోంది. ఆయకట్టు విస్తీర్ణం 2.75 లక్షల ఎకరాలు. బోధన్, నిజామాబాద్ పట్టణాల ప్రజల తాగునీటి అవసరాలనూ తీరుస్తోంది.

వైఎస్ హయాంలో రూ. 459.5 కోట్లు..



చివరి ఆయకట్టు వరకు నీరందించాలన్న లక్ష్యంతో నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ఆధునికీకరణ పనుల కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.459.5 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో ప్రధాన కాలువకు సిమెంట్ లైనింగ్ చేపట్టారు. పనులు చివరిదశలో ఉన్నాయి. ప్రధాన కాలువ పటిష్టం అవుతుండడంతో ప్రాజెక్టు ఆధునికీకరణపై దృష్టి సారించాలని, నీటినిల్వ సామర్థ్యం పెంచాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

భారీగా పేరుకుపోయిన మట్టి..



కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లో కురిసిన వర్షాల వల్ల వరదలతోపాటు మట్టిరావడంతో ప్రాజెక్టులోకి పూడిక చేరి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. దీంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడం కష్టంగా మారింది. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి పూర్తిస్థాయిలో నిండినా.. రబీకి బెంగ తప్పడం లేదు. ఎగువన మంజీర నదిపై ప్రాజెక్టులు నిర్మించడంతో ప్రాజెక్టు నిండడమే గగనమవుతోంది.

ప్రాజెక్ట్ రిపోర్టు

ప్రాజెక్టు : నిజాంసాగర్	ఆయకట్టు : 2.75 లక్షల ఎకరాలు
సమయం : 1923 -1931	ప్రధాన కాలువ : 155 కిలోమీటర్లు
నిర్మాణం : మంజీర నది	డిస్ట్రిబ్యూటరీలు : 84
వ్యయం : రూ. 3.15 కోట్లు	
నీటినిల్వ(అప్పట్లో): 1,400 అ.	
1975లో నిల్వ : 11.89 టీఎంసీలు	
1978లో నిల్వ : 1,405 అ.	

"ప్రాజెక్టు వద్ద జల విద్యుదుత్పత్తి కేంద్రం, అచ్చంపేటలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం ఉన్నాయి. 1978లో ఈ ప్రాజెక్టు ఎత్తు 4.5 అడుగుల మేరకు పెంచారు.

సర్వే చేసి రెండేళ్లైనా..

రెండేళ్ల క్రితం రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల మాదిరిగా నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యంపై ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ రిసోర్స్‌సెంటర్ అధికారులు పదిహేను రోజులపాటు సర్వే చేశారు. సర్వే పూర్తై రెండేళ్లు కావస్తున్నా.. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యం ఎంత ఉందన్న లెక్కను అధికారులు తేల్చలేకపోతున్నారు.

4.5 అడుగులు ఎత్తు పెంచినా..

1975 సంవత్సరంలో ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యంపై ఇంజినీరింగ్ అధికారులు సర్వే చేశారు. 11.89 టీఎంసీలకు నీటి సామర్థ్యం పడిపోయినట్లు గుర్తించి, ప్రాజెక్టు ఎత్తు పెంచాలని సిఫారసు చేశారు. దీంతో ఎఫ్‌ఆర్‌ఎల్ లెవన్‌ను 4.5 అడుగులకు పెంచారు. 1978 సంవత్సరం నుంచి ప్రాజెక్టు నీటిమట్టం 1,405 అడుగులతో 17.8 టీఎంసీలకు చేరింది.



"నిజాంసాగర్‌కు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన సింగూరు నుంచి నీటిని హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగిస్తుండడం, తాజాగా సింగూరు ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాలకు సాగునీటిని అందించే కార్యక్రమాలు చేపట్టడంతో నిజాంసాగర్ జలకళ కోల్పోయింది.

సంవత్సరం	నీటిమట్టం	వదిలిన నీళ్లు (టీఎంసీల్లో)
2008-09	17.8	13.6
2009-10	1.6	-
2010-11	17.8	12.8
2011-12	16.7	8.2
2012-13	4.0	-
2013-14	15	-
2014-15	3.8	-
2015-16	0.4	-
2016-17	17.8	33.07
2017-18	1.3	-

బుధవారం ఆగస్టు | 23 | 2017 సాక్షి

28న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

- ఆంధ్రాబ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించిన ఉద్యోగులు



హన్మకొండలోని ఆంధ్రాబ్యాంకు జోనల్ ఆఫీసు ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

హన్మకొండ చౌరస్తా: యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్(యుఎఫ్‌బీయూ) పిలుపు మేరకు ఈనెల 28న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో బ్యాంకు ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రాబ్యాంక్ అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర జోనల్ సెక్రటరీ బి.సతీష్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం హన్మకొండలోని ఆంధ్రాబ్యాంక్ జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సతీష్‌కుమార్ మాట్లాడుతు ఈనెల 16, 18 తేదీల్లో ఐబీఏ తో చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన చర్చలు విఫలం కావడంతో 28న దేశ వ్యాప్త సమ్మెకు పూనుకున్నట్లు తెలిపారు. బ్యాంకింగ్ రంగంలో 9 యూనియన్లకు చెందిన 10 లక్షలకు పైగా అధికారులు, అవార్డు స్టాఫ్ సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ఐనవోలు(వర్ధన్నపేట): గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పని చేస్తున్న సిబ్బందికి కనీస వేతనం ఇవ్వాలని, అర్హులైన వారిని రెగ్యులర్ చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం(టీఆర్‌ఎస్ కేవీ అనుబంధం) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కంజర్ల భాస్కర్ కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండలంలోని పెరుమాండ్లగూడెంలో ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు వినతిపత్రం అందించారు. సుదర్శన్, అశోక్, సుధాకర్, రమేష్, శ్యాం, సదానందం, రాజు, కుమార్, ఉన్నారు.

నేడు అవగాహన సదస్సు

హన్మకొండ: అటవీశాఖ బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షలపై బుధవారం ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు హన్మకొండ కిషన్‌పురలోని విన్నర్స్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ లెక్కల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నోటిఫికేషన్, సిలబస్, సన్నద్ధమయ్యే విధానం, అంశాలపై నిపుణులు అవగాహాన కల్పిస్తారని పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం 4.30 గంటలకు హన్మకొండ నయీంనగర్‌లోని పుష్పాంజలి ఫంక్షన్‌హాల్‌లో సదస్సు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సదస్సుకు హాజరైన అభ్యర్థులకు 50 శాతం రాయితీపై అటవీశాఖ ఉద్యోగానికి సంబంధించిన జనరల్ స్టడీస్ పుస్తకాన్ని ఇవ్వనున్నట్లు వివరించారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 96420 06070 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

మాజీ మంత్రి సమ్మయ్యకు కన్నీటి వీడ్కోలు

- పరకాలలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- కలెక్టర్, సీపీ,మాజీ మంత్రులు, ఎమ్మెల్యేల నివాళి
- భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు



అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రులు, నాయకులు



భౌతికకాయం వద్ద పూలమాలలతో నివాళులర్పిస్తున్న ఈర్మియా

పరకాల:

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బొచ్చు సమ్మయ్య భౌతికాయానికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు మంగళవారం సాయంత్రం జరిగాయి. అనారోగ్యంతో హైదారాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి బొచ్చు సమ్మయ్య సోమవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆయన నివాసంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఏర్పాటు చేసిన అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు అంతిమయాత్ర నిర్వహించి సంతాపం ప్రకటించారు. కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, వరంగల్ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు, పరకాల, నర్సంపేట ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, పరకాల నగర పంచాయతీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, ఎంపీపీ సులోచన, జెడ్పీటీసీ పాడి కల్పనాదేవి, మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, కె.విజయరామారావు, ఎమ్మెల్యే రాజయ్య, మాజీ విప్ వెంకటరమణారెడ్డి, డీసీసీబీ చైర్మన్ రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆరోగ్యం, కొండేటి శ్రీధర్, కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకట్రామిరెడ్డి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. పరకాల చలివాగు సమీపంలోని ఆయన సొంత పొలంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియాలు పూర్తి చేశారు. అంతిమయాత్రలో పీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెపల్లి మోహన్‌రావు, జెడ్పీ మాజీ చైర్మన్ సమ్మారావు, కాంగ్రెస్ మీడియా సెల్ కన్వీనర్ ఈ.వి.శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ వరంగల్ అర్బన్, జనగామ జిల్లా అధ్యక్షులు సంగాల ఈర్మియా, కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సంతోష్‌కుమార్, కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా నాయకులు శ్రీహరి,వరంగల్ అర్బన్ అధ్యక్షులు శ్రీనివాస్ కుడా మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, శ్రీనివాస్, దళిత సంఘం నాయకులు బొమ్మల కట్టయ్య, మంద కుమార్‌మాదిగ, కృష్ణారావు, భాస్కర్, సంపత్‌కుమార్, సారంగపాణి, సంతోష్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి సమ్మయ్యకు వైఎస్సార్ సీపీ నివాళి

కాజీపేట రూరల్: కాంగ్రెస్ మాజీ మంత్రి, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొచ్చు సమ్మయ్య భౌతికాయాన్ని పరకాలలో మంగళవారం వైఎస్సార్ సీపీ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు సంగాల ఈర్మియా, జిల్లా ప్రధాన కార్యదర్శులు జన్ను విల్సన్ రాబర్ట్, నెమలిపురి రఘు, మడేల్ వీరన్నలు సందర్శించి పూలమాలలు ఉంచి నివాళులర్పించి సంతాపం వెలిబుచ్చారు. ఈర్మియా మాట్లాడుతూ ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

మెట్లపై నుంచి దిగుతూ జారిపడ్డ వృద్ధుడు

- జనగామ కలెక్టరేట్‌లో ఘటన
- తలకు తీవ్ర గాయాలు..పరిస్థితి విషమం
- హుటాహుటిన ఏరియా ఆస్పత్రికి తరలింపు



ఏరియా ఆస్పత్రిలో వృద్ధుడికి చికిత్స చేస్తున్న డాక్టర్, పర్యవేక్షిస్తున్న జేసీ, డీఎంహెచ్‌ఓ, సూపరింటెండెంట్

జనగామ: కలెక్టర్ కార్యాలయ భవనం మెట్లపై నుంచి కిందకు దిగుతుండగా ఓ వృద్ధుడు, స్వాతంత్య్ర సమరయోధుడు ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రగాయాలపాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. బాధితుడి పెద్ద కుమారుడు మనోహర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. నర్మెట మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన వంగ గోపాల్‌రెడ్డి జనగామ మండలం పెద్దరామన్‌చర్లలో నివాసం ఉంటున్నాడు. గ్రామంలో 20 ఎకరాల వ్యవసాయ భూమిలో నాలుగు ఎకరాలు అమ్ముకున్నారు. మిగతా 16 ఎకరాల భూమిని తన సోదరుడు వెంకటరెడ్డితో కలిసి పంపకాల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు. తన వాటాగా 8 ఎకరాల కావాలని ఆర్డీఓకు అర్జీ పెట్టుకోగా, ఈ నెల 26న జరిగే జేసీ కోర్టుకు రావాలని పిలుపువచ్చింది. 26న జరిగే భూమి పంచాయతీ విషయమై కలెక్టర్‌ను కలిసి తమ గోడును చెప్పుకునేందుకు వచ్చినట్లు కుటుంబ సభ్యులు విలేకరులకు తెలిపారు.

స్పందించిన కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది

మెట్లపై నుంచి వృద్ధుడు కిందపడి పోయాడు. క్షణాల్లో కోలుకుని కలెక్టరేట్ ఏఓ విశ్వప్రసాద్, సీనియర్ అసిస్టెంట్లు రాజు, శ్రీనివాస్, ఆఫీస్ సబార్డినేటర్లు నందకిషోర్, నవాజ్ రక్తం మడుగులో ఉన వృద్ధుడిని వెంటనే ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. భూసేకరణ కోసం రైతులతో చర్చిస్తున్న జేసీ వనజాదేవి హుటాహుటిన ఆస్పత్రికి చేరుకున్నారు. సంఘటనకు సంబంధించి కలెక్టర్ శ్రీ దేవసేనకు సమాచారం అందించగా డీఎంహెచ్‌ఓ అన్న ప్రసన్న కుమారి, సూపరింటెండెట్ జగదీశ్వర్, ఆర్డీఓ వెంకటరెడ్డిని ఏరియా ఆస్పత్రికి వెళ్లాలని ఆదేశించారు. ఆస్పత్రిలో సిటీ స్కానింగ్‌తో పాటు ఇతర ప్రాథమిక వైద్య పరీక్షలను నిర్వహించి 108లో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. గాంధీ సూపరింటెండెంట్ శ్రావణ్‌కు కలెక్టర్ ఫోన్ చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. 108 అంబులెన్స్‌లో తహసీల్దార్ రమేష్, ఏరియా ఆస్పత్రి డాక్టర్, నర్సును వెంట పంపించారు.

'కంతనపల్లి'ని నిర్మించి నీరందించాలి



ఆలయంలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ కిసాన్‌మోర్చా ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి శంకరయ్య

ఐనవోలు(వర్ధన్నపేట): కంతనపల్లి ప్రాజెక్టును నిర్మించి కేసీఆర్ ఉద్యమ సమయంలో ఇచ్చిన మాటను నిలుపుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి ఆకుల శంకరయ్య డిమాండ్ చేశారు. ఐనవోలు మండల కేంద్రంలోని మల్లికార్జునస్వామి ఆలయంలో మంగళవారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బొల్లెపల్లి మహేశ్వర్‌గౌడ్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ శ్రీరాంసాగర్ పునరుజ్జీవనం పేరుతో కాళేశ్వరం నుంచి పలు డ్యాంలు కట్టి అక్కడి నుంచి చివరకు ఉన్న ఉమ్మడి వరంగల్ జిల్లాకు సాగునీరు అందిస్తామని కేసీఆర్ చెప్పడం కాలయాపన మాటలేనన్నారు. సీఎం కేవలం కమిషన్ల కోసమే కాళేశ్వరం నుంచి ఎస్సారెస్పీలోకి పంపింగ్ చేసి కాకతీయ కాల్వ ద్వారా 18 లక్షల ఎకరాలకు నీరందిస్తామనడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రవీందర్‌రెడ్డి, రమేష్, కోటేశ్వర్‌రావు, స్వామి, మోహన్, ప్రసాద్, పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులకు మచ్చ తెస్తున్న స్పీకర్

- టీడీపీ నేత గండ్ర సత్యనారాయణ ఆరోపణ



మాట్లాడుతున్న సత్యనారాయణరావు

వరంగల్: ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచిన వారితో కార్యవర్గం ఎన్నుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయించి రాజ్యాంగ పరమైన హక్కులకు భూపాలపల్లి ఎమ్మెల్యే, స్పీకర్ మధుసూదనాచారి మచ్చ తెస్తున్నారని టీడీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. హన్మకొండలోని పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ములుగు గణపురం మండలంలో మత్య్సపారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు షెడ్యూలు ప్రకారం జరుపకుండా రెండేళ్ల ఆలస్యంగా ఈనెల 8న నోటిఫికేషన్ ఇచ్చారని తెలిపారు. ఆగస్టు 10న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా 21న ఉదయం 8 నుంచి ఒంటి గంట వరకు పోలింగ్ జరిగిందన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు జరిగిన ఓట్ల లెక్కింపులో టీడీపీకి చెందిన ఐదుగురు, టీఆర్ఎస్‌కు చెందిన నలుగురు డైరెక్టర్లు గెలుపొందినట్లు తెలిపారు. దీంతో సంఘంలో అర్హులైన సభ్యులు ఓటు హక్కు వినియోగించుకోలేక పోయారన్న లేఖను రాష్ట్ర మత్స్యశాఖ మంత్రికి ఇప్పించి అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికలు నిలిపివేయించేందుకు స్పీకర్ భూపాలపల్లి కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేయించారని తెలిపారు. టీడీపీ నేతలు అశోక్‌కుమార్, రఘునాథ్‌రెడ్డి, మన్సూర్‌ఖాన్, సారంగం, రహీం, సాంబయ్య, శ్యాం, ఈశ్వరాచారిలు పాల్గొన్నారు.

రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్‌గా అజయ్ దివేది



కాజీపేట రూరల్ : కాజీపేట రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్‌గా అజయ్ దివేది నియామకం అయ్యారు. గతంలో హెల్త్ ఇన్‌స్పెక్టర్‌గా ఇక్కడ పని చేసిన సత్యనారాయణ ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు. ఆయన స్థానంలో భద్రాచలం హెల్త్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న దివేదిని కాజీపేటకు సికింద్రాబాద్ రైల్వే అధికారులు బదిలీ చేశారు. కాజీపేట జంక్షన్ పరిధిలోని రైల్వే కాలనీలు, రోడ్లు ఎప్పటికప్పుడు సిబ్బంది తో శుభ్రం చే పించేందుకు కృషి చేస్తానని హెల్త్ ఇన్‌స్పెక్టర్ అజయ్ తెలిపారు.

టెక్స్‌టైల్ పార్కు స్థలాన్ని పరిశీలించిన 'ఆలీధ్ర' డైరెక్టర్

మడికొండ : మడికొండలోని ఏర్పాటు చేయనున్న టెక్స్‌టైల్ పార్కును స్థలాన్ని సురత్‌కు చెందిన ఆలీధ్ర టెక్స్‌టైల్ కంపెనీ డైరెక్టర్ సురేష్ మంగళవారం పరిశీలించారు. కాకతీయ టెక్స్‌టైల్ వీవర్స్ ఆండ్ వేల్ఫర్ పొదుపు, పరపతి పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో 60 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయనున్న ఈ పార్కును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వేల్ఫర్ సొసైటీ సంఘం అధ్యక్షుడు సి.హెచ్ దర్గాస్వామి మాట్లాడుతూ వచ్చే ఎనిమిది నెలలలోపు టెక్స్‌టైల్ పార్కులో 364 షెడ్ల నిర్మాణం పూర్తి చేసి యూనిట్ల యజమానులకు అప్పగిస్తామని తెలిపారు. ఒక్కో యూనిట్‌లో 15 నుంచి 20 మంది వరకు ఉద్యోగలు అవసరం ఉంటుందన్నారు. తెలంగాణ నుంచి సూరత్, బీమండి, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన కార్మికులను ఇక్కడకు తీసుకోస్తామని పెర్కొన్నారు. ప్రభుత్వ సహకారంతో రూ.8 కోట్లు మంజూరు కాగా సొసైటీ తరపున రూ.2 కోట్లతో పార్కు స్థలంలో రోడ్లు, సైడు కాల్వలు, విద్యుత్, ప్రహరి గోడను నిర్మించి అభివృద్ధి చేశామన్నారు. గత సంవత్సరం డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు సూరత్‌లో పర్యటించినప్పుడు ఆలీధ్ర కంపెనీని సందర్శించినట్లు స్వామి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అతిత్వరలోనే పార్కును ప్రారంభింస్తామని హామీ ఇచ్చారు. ఆలీధ్ర సంస్థ డైరెక్టర్ సురేష్ మాట్లాడుతూ మా కంపెనీకి సంబంధించిన టెక్స్‌టైల్ మిషనరీలను ఇతర దేశాలకు ఎగుమతు చేస్తున్నమని, తెలంగాణలోనూ మా మిషనరీలను అందించేందుకు సిద్ధంగా ఉన్నమన్నారు. మిషనరీల భాద్యత పూర్తిగా మా కంపెనీ చూసుకుంటుందని తెలిపారు. ప్రారంభానికి ముందే కొంత మందికి మిషనరీలపై శిక్షణ ఇస్తామన్నారు. సూరత్‌లోను వరంగల్ నుంచి వచ్చిన వారు పని చేస్తున్నారని, అక్కడి వారిని ఇక్కడకు రప్పించి ఇక్కడే ఉండే విధంగా చూస్తామన్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సోమయ్య, ఐలయ్య, వీరన్న, నాగేష్, రాజు, రమేష్, దేవేందర్‌రావు, రవి, సదానందం, శ్రీశైలం, 34వ డివిజన్ కార్పొరేటర్ జోరిక రమేష్, బైరి కొంరయ్య, వస్కుల దేవేందర్, గడ్డం అయిలయ్య, దువ్వ నవీన్, బ్రదర్ అనిల్, కార్తీక్ పాల్గొన్నారు. అనంతరం ఆలీధ్ర డెరెక్టర్ సురేష్, సొసైటీ అధ్యక్షుడు దర్గాస్వామి వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా మిషనరీలపై ఎమ్మెల్యేకు వివరించారు.


మడికొండలో టెక్స్‌టైల్ పార్కు స్థలాన్ని పరిశీలిస్తున్న సురేష్, సొసైటీ సభ్యులు

నేడు అడ్తీ, వ్యాపార వర్గాల సమావేశం

వరంగల్ సిటీ : వరంగల్ వ్యవసాయ మార్కెట్లోని కార్యాలయంలో బుధవారం అడ్తీ, వ్యాపారల వర్గాల సమావేశం నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ తెలిపింది. మార్కెట్ చైర్మన్ ధర్మరాజు, కార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, అన్ని అడ్తీ సెక్షన్ల అధ్యక్షులు, వ్యాపారులు హాజరు కావాలని వారు కోరారు. సమావేశంలో ప్రధానంగా గుర్తింపు కార్డుల జారీ, ఈ–నామ్ ద్వారా పత్తి క్రయవిక్రయాలు, మార్కెట్ బంద్‌లపై చర్చించనున్నట్లు, వేమెంట్ ఇంటిగ్రేషన్, మార్కెట్ ఫీజుల బకాయిలు, యూనియన్ల గొడవ తదితర అంశాలపైన ప్రధాన చర్చ ఉంటుందని చైర్మన్, కార్యదర్శి తెలిపారు.

అపరాల యార్డులో పెసరు రైతుల నిరసన

వరంగల్ సిటీ : వరంగల్ వ్యవసాయ మార్కెట్లోని అపరాల యార్డులో మంగళవారం పెసరు రైతులు నిరసన వ్యక్తం చేశారు. అమ్మకానికి తీసుకొచ్చిన పెసళ్లను కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఎవరు రావడం లేదని తమ రాశుల వద్ద నిరసన తెలిపారు. అయితే విషయం తెలుసుకున్న కార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్ విధులు నిర్వర్తిస్తున్న యార్డు ఇన్‌చార్జి గ్రేడ్–2 కార్యదర్శి జగన్‌మోహన్‌ను వివరణ కోరగా.. పెసల్లు గరిష్టంగా రూ.4,800 మంచి ధర పలికిందని తెలిపారు. అయితే కొందరు రైతలు (20 రాశులు) పూర్తిగా నల్లని, బావుడాలతో కూడిన పెసళ్లను అమ్మకానికి తెచ్చారని వ్యాపారులు వాటిని కొనుగోలు చేయడానికి నిరాకరించనట్లు తెలిపారు. దీంతో కార్యదర్శి శ్రీనివాస్ వ్యాపారులతో మాట్లాడి పాడైన బావుడాల పెసళ్లను సైతం క్వింటాళ్‌కు రూ.1,500తో కొనుగోలు చేయించారు. దీంతో రైతుల నిరసనకు విరమించారు.

కార్యదర్శి చొరవతో సద్దుమణిగిన సమస్య


అపరాలు యార్డులో నిరీక్షిస్తున్న రైతులు

పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు 26 వరకు గడువు పెంపు

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు గడువు పెంచినట్లు కేయూ అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రవీందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై.వెంకయ్య మంగళవారం తెలిపారు. ఈనెల 26వ తేదీ వరకు ఫీజు చెల్లించుకుని చేరాలని వారు పేర్కొన్నారు. ఇటీవల కేయూ పీజీ సెట్ అభ్యర్థులకు సీట్లు కెటాయించి ఈనెల 22వ వరకు ఫీజులు చెల్లించాలని నిర్ణయించిన విషయం విధితమే. అయితే 22న చివరి రోజు బ్యాంకుల సమ్మెతో విద్యార్థులు ఫీజులు చెల్లించలేకపోయారు. మరోవైపు వివిధ విద్యార్థి సంఘాలు కూడా పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు గడువు పెంచాలని కేయూ అడ్మిషన్ల డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో గడువు పెంచినట్లు అధికారులు తెలిపారు. 37 కోర్సుల్లో కలిపి 14 వేల సీట్లు ఉండగా అందులో మంగళశారం వరకు 5 వేల మంది విద్యార్థులే అడ్మిషన్లు పొందారు. ఈనెల 26 వరకు గడువు ఉన్నందున వివిధ కళాశాలల్లో సీటు వచ్చిన విద్యార్థులు చేరాలని కోరారు. ఎంట్రెన్స్ లేని పీజీ కోర్సుల అడ్మిషన్లు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. కాగా, స్పెషల్ కేటగిరీల ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ, స్పోర్ట్స్, క్యాప్, పీహెచ్‌సీ విద్యార్థులు ఈనెల 26న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగనుందని తెలిపారు. అదే రోజు సీట్ల కెటాయింపు కూడా జరగనుందన్నారు.

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోషియేషన్

జిల్లా అధ్యక్షుడిగా బేతి రాజు



కాశిబుగ్గ : ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోషియేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కాశిబుగ్గకు చెందిన బేతి రాజు నియామకమయ్యారు. ఈ మేరకు మంగళవారం హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు జి.ప్రశాంత్ ఫ్యాక్స్ ద్వారా నియామకపు పత్రాన్ని పంపించారు. కాగా, నియామక పత్రాన్ని అందుకున్న రాజు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఉమ్మడి జిల్లా పరిదిలోని ప్రజలకు చట్టాలు, హక్కులపై సెమినార్లు నిర్వహించి చైతన్య పరుస్తానని తెలిపారు.

పోటెత్తుతున్న నిరుద్యోగులు

ఏటూరునాగారం : ఐటీడీఏ కార్యాలయంలోని గిరిజన ఉప ఉపాధి కార్యాలయానికి గిరిజన నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి పోటీ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయడంతో గిరిజన నిరుద్యోగులంతా ఉపాధి కార్యాలయానికి బాటపట్టారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గిరిజనులకు ఉప ఉపాధి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ప్రభుత్వ కార్యాలయాలకు వీరి జాబితాలను పంపించడం జరుగుతుంది. దీంతో ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశించిన గిరిజనులు రిజిస్ట్రేషన్ కోసం ఆరాటపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాల్లోని గిరిజనులు ఇక్కడే రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిఉంది. దీని ద్వారా అయిన తమకు ఉద్యోగాలు వస్తాయని అభ్యర్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఆగస్టు నెలలో 450 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ల్యాబ్ అసిస్టెంట్ సారయ్య తెలిపారు.


గిరిజన ఉప ఉపాధి కార్యాలయం వద్ద అభ్యర్థులు



వెండి తెర



భూపాలపల్లి:
ఊర్వశి థియేటర్ – జయ జనకీ నాయక
ఆనంద్ థియేటర్ – నేనే రాజు నేనే మంత్రి
గణపురం:
శ్రీనివాస – జయ జానకీ నాయక
చెల్పూరు:
అన్నపూర్ణ – జయ జానకీ నాయక

స్వర్ణకారుల సంఘం మండల కమిటీ




అధ్యక్షుడు, రమేష్ ప్రధానకార్యదర్శి, చక్రధరాచారి

గణపురం: గణపురం మండల స్వర్ణకారుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధానకార్యదర్శి రామ గిరి సదానందం మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. మండల కేంద్రంలో జరిగిన మండల స్వర్ణకారుల సమావేశంలో కమిటీని ఎన్నుకున్నట్లు వివరించారు. మండల అధ్యక్షుడిగా ముప్పిడోజు రమేష్, ప్రధానకార్యదర్శిగా తంగెళ్లపెల్లి చక్రధ రాచారి, కోశాధికారిగా కొత్తగట్టు ప్రణీత్, పలువురు సభ్యులతో కూడిన కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన వివరించారు.

సమ్మయ్య మృతి తీరని లోటు

రేగొండ: మాజీ మంత్రి బొమ్మ సమ్మయ్య మృతి ఎస్సీ వర్గానికి తీరని లోటు అని ఎమార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మైస రమే ష్మాదిగ అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మంగళవారం మాట్లాడారు. ఆయన వెంట చిలువేరు సంపత్, భద్రయ్య, మైస వీరస్వామి తదితరులున్నారు.

పోలీసుల దాడులు

చిట్యాల: మండలంలోని నవాబుపేట గ్రామంలోని పేకాట స్థావరంపై మంగళ వారం దాడులు నిర్వహించినట్లు ఎస్సై యాసిర్ అరాఫత్ తెలిపారు. పేకాట ఆడు తున్న 14 మందిపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఘటన స్థలంలో రూ.3 వేలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

చిట్యాల/టేకుమట్ల: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చేరాల సదానందం,బీజేవైఎం జిల్లా అధ్య క్షుడు ఉద్దమారి మహేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వ హించాలని గతంలో ధర్నాలు, రాస్తా రోకోలు నిర్వహించిన కేసీఆర్, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మ రించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో నాయకులున్నారు.

నోపార్కింగ్..



భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రధానరహదారిపై వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలం కరువైంది. రోజు రోజుకు పట్టణంలో వాహనాల రద్దీ ఎక్కువవుతోంది. దీంతో వాహనాలను రోడ్డుపైనే పార్క్ చేస్తున్నారు. పార్కింగ్ స్థలం కేటాయించాల్సిన నగరపంచాయతీ అధికారులు చోద్యం చూస్తున్నారు.

కేటీకే 1వ గనిలో ‘స్వచ్ఛ్ పక్వాడ’

కోల్‌బెల్ట్: భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 1వ గని వద్ద మంగళవారం స్వచ్ఛ్ పక్వాడ కార్యక్రమాన్ని గని మేనేజర్ డానిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గని పరిసరాల్లోని చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్య క్రమంలో పర్సనల్ మేనేజర్ రాజేంద్రకుమార్, సేఫ్టీ ఆఫీసర్ పాండే, కాలేషా, రాజేశం తదితరులు పాల్గొ న్నారు.

విజయవంతం చేయాలి...

సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛ్ పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇందుకోసం సేవా సభ్యులు కృషి చేయాలని భూపాల పల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ డాక్టర్ ఎం రాజేంద్రకు మార్ కోరారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశానికి సేవా సభ్యులు హాజర య్యారు. కార్యక్రమంలో సింగరేణి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసేందుకు సహక రించాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ సీఎంఒ మేరి కుమారి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ రెడ్డిమల్ల తిరుపతి, మదార్ సాహెబ్, సేవా కార్యదర్శి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



పరిసరాలను శుభ్రం చేస్తున్న కార్మికులు

కోల్‌బెల్ట్

ఎన్నికలకు బీఎంఎస్ సిద్ధం

కోల్‌బెల్ట్: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఎంఎస్ విజయం ఖాయమని జిల్లా అధ్యక్షులు కొండపాక సాంబయ్యగౌడ్, బ్రాంచి ఉపాధ్యక్షులు బుర్ర సారయ్యగౌడ్ లు అన్నారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి బీఎంఎస్ పోరాట కార్యక్రమాలను చేపట్టి పలు హక్కులను సాధించడం జరిగిందన్నారు. దొంగల రాజేందర్, బట్టు రవి, రాజశేఖర్, భగవాన్‌సింగ్, రవికుమార్, కుమారస్వా మి, రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు

కోల్‌బెల్ట్: న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంక్, తపాల, ఐకేపీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు బొట్ల చక్రపాణి ప్రకటించారు. పట్టణంలోని శ్రామిక భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రాంతి, అమీద్, సమ్మయ్య పాల్గొన్నారు.

వీఆర్ఎస్ సాధించి.. పోటీ చేయాలి

కోల్‌బెల్ట్: గుర్తింపు సంఘం ఎన్నికల్లో వీఆర్ఎస్‌ను సాధిస్తా మని ప్రకటించిన సంఘాలు అమలు చేయించిన అనంత రమే తిరిగి ఎన్నికల్లో పోటీ చేయాలని యూత్ ఆఫ్ సింగరేణి రాష్ట్ర అధ్యక్షులు సిద్దిక్ షేక్ డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. వినోద్, విజయ్, వెంకట్, తిరుపతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

క్వార్టర్స్‌లో సదుపాయాలు కల్పించాలి

కోల్‌బెల్ట్: మంజూర్‌నగర్ సమీపంలోని సింగరేణి సంస్థ నిర్మించిన మిలినీయం క్వార్టర్స్‌లో సదుపాయాలు లేక ఇబ్బందులుపడుతున్నందున తక్షణమే చర్యలు తీసు కోవాలని ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచి ఉపాధ్య క్షుడు ఎం.రాంచందర్, ఆర్.కనకయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని బ్రాంచి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డారు. సమావేశంలో నాయకులు గీట్ల రాజిరెడ్డి, గాల్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరిసర గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం

కోల్‌బెల్ట్: కార్మిక సంక్షేమంతో పాటు పరిసర గ్రామాల అభివృద్ధికి సింగరేణి సంస్థ ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆ సంస్థ జీఎం (పర్సనల్) ముజాహిద్ అన్నారు. భూపాల పల్లి ఏరియాలోని సింగరేణి కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళ వారం అధికారులతో కార్మిక సంక్షేమం, సీఎస్ఆర్ నిధు లపై సమీక్ష నిర్వహించారు. జీఎం పర్సనల్ మాట్లా డారు. సింగరేణి సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పా న్సిబులిటీ కింద పరిసర గ్రామాలు, దత్తత గ్రామాల ప్రజలకు మెరుగైన సేవలను అందించడం కోసం నిధు లను కేటాయించడం జరిగిందన్నారు.సమీక్షా సమావే శంలో ఏరియా జనరల్ మేనేజర్ పి కొండయ్య, పర్సనల్ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్రకుమార్, డీజీఎం దీక్షితులు, పర్సనల్ మేనేజర్ రమేష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సల్ల శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఉద్యమించాలి

చిట్యాల: ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న లెక్చరర్లు హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలని తెలంగాణ ప్రైవేటు లెక్చరర్స్ అసోసియేషన్ (టీజీపీఎల్ఏ) జిల్లా అధ్య క్షుడు సర్వాసి బీరయ్య కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని సువిద్య డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా మాసు రాజన్న, డివిజన్ వైస్‌ప్రెసిడెంట్ గా బీంపల్లి రాజేందర్, మండల అధ్యక్షుడిగా అజ్మీరా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మర్రి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తొటం రాజు, కోశాధి కారిగా నేతాని శివకుమార్ ఎన్నికైనట్లు బీరయ్య తెలిపారు.

కలెక్టర్ కార్యాలయాన్ని సీఆర్ నగర్‌లో నిర్మించాలి

భూపాలపల్లి రూరల్: కలెక్టర్ కార్యాలయాన్ని సీఆర్ నగర్ (బాంబుల గడ్డ)లో నిర్మించాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలె క్టర్ ఆకునూరి మురళికి వినతి పత్రం ఇచ్చారు. నాయకులు నోముల శ్రీనివాస్, అశోక్, రాజేందర్, రవి పాల్గొన్నారు.

అధికారులు స్పందించాలి

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి పట్టణ శివారులోని 142సర్వే నంబరు లో పాత కాల్వ స్థానంలో ఏర్పాటు చేసిన కాల్వతో పక్కనే ఉన్న ప్రైవేటు పాఠశాల భవనం కూలిపోయే ప్రమాదం ఉందని ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించాలని వైఎస్సార్ కాంగ్రెస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కుసుమ రామకృష్ణ, ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు కర్ణాకర్‌లు ప్రకటనలో డిమాండ్ చేశారు.

‘బీజేపీని తరిమికొట్టాలి’

గణపురం: ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామి ఇచ్చి మోసం చేసిన బీజేపిని తెలంగాణ రాష్ట్రంలో తరిమి కొట్టాలని తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా కార్యదర్శి బోయిని సదయ్య అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట డివిజన్ అధ్య క్షుడు రాజ్‌కుమార్, రమేష్, రాజు, దేవేందర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో రాణించాలి

భూపాలపల్లి: జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని భూపాల పల్లి సీఐ జి.వేణు కాంక్షించారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 82వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. కనకయ్య, సంజీవరావు, ప్రవీణ్, అధ్యక్షుడు మట్టి సర్వేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

భూపాలపల్లి అర్బన్: ఆలిండియా గ్రామీణ డాక్‌సేవక్స్ యూనియన్ (త పాలా ఉద్యోగులు) చేపడుతున్న నిరవధిక దీక్షలు మంగళవారం నాటికి ఏడోరోజుకు చేరుకున్నాయి. స్థానిక ఉపతపాల కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. సత్యనారాయణ, లక్ష్మీనారాయణ మాట్లాడారు.

ఇంటర్వ్యూ

అంశం: గుట్కా, సారా విక్రయాల నిర్మూలన
సీఐ వేణు, భూపాలపల్లి



భూపాలపల్లి అర్బన్:

ప్రశ్న: బెల్లం, గుట్కా, నాటు సారా అమ్మకాలు అరికట్టడానికి ఎలాంటి చర్యలు చేపడుతు న్నారు?

జవాబు: పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న దుకాణాల్లో తరుచూ తనిఖీలు నిర్వహిస్తు న్నాం. బెల్లం, గుట్కా విక్రయాలు జరుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నాం. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం.

ప్రశ్న: పట్టణంలో దొంగతనాల నివారణకు తీసుకుంటున్న చర్యలేంటి?

జవాబు: పట్టణంలోని ప్రధాన వీధులతో పాటు పలు కాలనీల్లో సీసీ కెమె రాలతో నిఘాను ఏర్పాటు చేశాం. పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. కాలనీల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇచ్చి పోలీసులకు సహక రించాలి

ప్రశ్న: ట్రాఫిక్ నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా సిగ్నల్స్ ఏర్పాటు చేశాం. వాహనాలు అత్యధిక వేగంగా వెళ్లకుండా ఉండేందుకు ప్రధాన రాహదారిపై బ్లింకర్ లైట్లు ఏర్పాటు చేశాం.

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?

ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అసోం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అసోం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలచ్పాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అసోం
2) అసోం, మేఘాలయ
3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. 'భీమ' దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్
3) రావి 4) సట్లెజ్

27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంబే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. 'లూనీ' నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నది తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుథియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం లోని 'శిహవా' ప్రాంతంలో జన్మిస్తోంది

38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) గోదావరి

43. కింది వాటిలో సరికానిది ఏది?
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రహ్మణీ

44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

47. కెన్ నది జన్మస్థానం ఏది?
1) బందార్ పుంచ్ శిఖరం
2) జనసావో కొండలు
3) వరాహా పర్వతాలు
4) కైమూర్ కొండలు

48. కింది వాటిలో సరికానిది ఏది?
1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు

49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

50. 'నాశ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

51. కింది వాటిలో సరికానిది ఏది?
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
1) కుందేరు 2) సగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
1) గంగా 2) సింధు
3) యమున 4) బ్రహ్మపుత్ర

59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
4) ఉత్తరాఖండ్

60. కింది వాటిలో సరైంది ఏది?
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$

2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$

4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money





did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000
e) None of these

9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

3. I. $2x^5 (x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x (x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y (5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$
Ans: e

6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
$\therefore$ C = 1000
$\therefore$ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
Ans: d

7. A $\Rightarrow \frac{1}{3}$rd work in 4 days
A $\Rightarrow$ total work in
3 × 4 = 12 days.
B $\Rightarrow \frac{1}{6}$th work in 3days
B $\Rightarrow$ total work in
6 × 3= 18 days
C $\Rightarrow$ half the work in 5 days
C $\Rightarrow$ total work in
2 × 5 = 10 days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days.
Ans: c

8. (4 years) (6 years) (5 years)
8 × 4 + 10 × 6 + 12 × 5
32 + 60 + 60 = 152%
152% $\Rightarrow$ 12,160
Principle $\Rightarrow$ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$ ***Ans: a***

9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
$\therefore$ 27% $\Rightarrow$ 3375
Principle $\Rightarrow$ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$ ***Ans: b***

10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituing eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal.
Ans: d

11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
Ans: a

12. 2B, 4R, 5G, 1Y
$P(\text{B or Y}) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$ ***Ans: b***

13. A : B
3 × 4 : 5 × t
Profit ratio $= \frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2} x \times \frac{4}{100} = 30$
$\therefore x$ = Rs.500/- ***Ans: c***

15. 6 7 16 51 208 **?=1045** 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
$\therefore$? = (208 + 1) × 5 = 1045
Ans: a


16. 3 5 8 12 17 **? = 23** 30
+2 +3 +4 +5 +6 +7
$\therefore$? = 17 + 6 = 23 ***Ans: e***

17. $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$,
$64 \Rightarrow 4^3$, $? = 5^3 \Rightarrow 125$
$216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
$\therefore ? = 5^3 = 125$ ***Ans: c***

18. 4 6 12 **?=30** 90 315 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
$\therefore$? = 12 × 2.5 = 30
Ans: d

19. 18 21 16 **23** 12 25 ?=8
+3 -5 +7 −11 +13 −17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
$\therefore$? = 25 – 17= 8 ***Ans: b***

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి–విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి–విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి

పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



బొగతను సందర్శించిన కలెక్టర్


బొగత జలపాతం వద్ద కలెక్టర్ మురళి

వాజేడు(భద్రాచలం): మండలంలోని చీకుపల్లి అటవీప్రాంతంలోని బొగత జలపాతాన్ని కలెక్టర్ మురళి మంగళవారం సందర్శించారు. వాజేడు ఇన్‌చార్జ్ రేంజర్ డోలి శంకర్‌ను అభివృద్ధి పనులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రయత్నాలు చేస్తుండటాన్ని అభినందించారు. రెండు రోజుల క్రితం నలుగురిని రెస్క్యూటీమ్ రక్షించిన విషయం తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జాతీయ క్రీడా పోటీలకు ఎంపిక


అభినందిస్తున్న హెచ్‌ఎం నాగేశ్వర్‌రావు, పీఈటీ భిక్షపతి

భూపాలపల్లి అర్బన్: జాతీయ స్థాయి ఆత్యా–పాత్యా క్రీడా పోటీలకు మండలంలోని గొర్లవీడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం ఐలి నాగేశ్వర్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో మూడు రోజుల క్రితం జరిగిన 51 సీనియర్ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖోఖో, అత్యా–పాత్యా క్రీడా పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచినందుకుగాను ఆత్యా–పాత్యా సబ్ జూనియర్స్ విభాగంలో జాతీయ స్థాయికి నంగావత్ మంజుల ఎంపికైనట్లు తెలిపారు. ఈమేరకు మంగళవారం హెచ్‌ఎం విద్యార్థులతోపాటు పీఈటీ భిక్షపతిని అభినందించారు.



ఏకోదంత ముపాస్మహే..!

- పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు
- మట్టివినాయకుల తయారీపై సింగరేణి శ్రద్ధ
- కోల్‌కతా కళాకారులతో అందంగా ముస్తాబు
- ఈ నెల 25 నుంచి గణేష్ ఉత్సవాలు

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పెద్ద పెద్ద విగ్రహాలను పోటాపోటీగా ఏర్పాటు చేస్తారు. అందంగా ఉండే ప్రతిమలవైపే భక్తులు మొగ్గుచూపుతారు. వాటి తయారీకి ఉపయోగించే రసాయనాల వల్ల పర్యావరణానికి ఎంతో కీడు జరుగుతోంది. ఆ ముప్పు వాటిల్లకుండా సింగరేణి యాజమాన్యం తనవంతు కృషి చేస్తోంది. కోల్‌కతా నుంచి కళాకారులను రప్పించి పెద్దపల్లి జిల్లాలోని రామగుండం-2 ఏరియాలో మట్టి విగ్రహాలను తయారు చేయిస్తోంది. కార్మిక వాడల్లో పంపిణీ చేస్తోంది.

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): ఏడేళ్ల క్రితం సింగరేణి యాజమాన్యం సొంతంగా లారీలను ఉపయోగించి మట్టివినాయకులను కోల్‌కతా నుంచి ప్రాంతానికి తెప్పించింది. వినాయక ఉత్సవ కమిటీలకు నామమాత్రపు ధరలకు అందజేసింది. కొంతభారంగా ఉండడంతో అక్కడి నుంచి కళాకారులను రప్పించి ఇక్కడే మట్టి విగ్రహాలలను తయారు చేయిస్తోంది. కార్మికులకు పంపిణీ చేస్తోంది. కొద్దిగా పెద్ద విగ్రహాలయితే నామమాత్రపు ధరలకు విక్రయిస్తోంది. ఏడేళ్ల క్రితం 40 విగ్రహాలు తయారు చేయించింది. ఏటేటా విగ్రహాల సంఖ్య పెంచుతోంది. ఈ సంవత్సరం 100 మట్టి విగ్రహాలను తయారు చేశారు. సింగరేణి ప్రాంతంలో భక్తులు కూడా మట్టి విగ్రహాలవైపే మొగ్గుచూపుతున్నారు.

ఇతర ప్రాంతాల నుంచీ ఆర్డర్లు..

మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు భక్తులు ముందుకు వస్తున్నారు. ఈసారి యైటింక్లయిన్ కాలనీతో పాటు పెద్దపల్లి, మంథని, గోదావరిఖని, ఎన్టీపీసీ ప్రాంతాల నుంచి భక్తులు మట్టి వినాయకుల కోసం ముందే ఆర్డర్ ఇచ్చారు.

మట్టి విగ్రహాలు ఏర్పాటు చేస్తేనే విద్యుత్

సింగరేణి కార్మికవాడలు, అధికారుల నివాస ప్రాంతాల్లో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు సింగరేణి విద్యుత్ సౌకర్యం కల్పిస్తుంది. ఈ క్రమంలో మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటేనే అనుమతి ఇస్తామని సంస్థ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. లేకుంటే విద్యుత్ కనెక్షన్ ఇచ్చేది లేదని స్పష్టం చేసింది.

ఇలా అన్ని ప్రాంతాలకు అవసరమైనంత మేరకు మట్టి వినాయకులను అందంగా రూపొందిస్తున్నారు.

మట్టి విగ్రహాల తయారీలో..

మట్టి విగ్రహాల తయారీలో పర్యావరణానికి ఎలాంటి హాని కలగని వస్తువులను వాడుతున్నారు. విగ్రహాలు తయారు చేసేందుకు గోదావరి మట్టి, కోల్‌కత్తా నుంచి ప్రత్యేకంగా తెప్పించిన మట్టి, వెదురు బొంగులు, వరిగడ్డి, సుతిలి, మొలలు, వాటర్ పెయింటింగ్ వాడుతున్నారు. వినాయకులకు అలంకరించే దుస్తులను సైతం కలకత్తా నుంచి ప్రత్యేకంగా తెప్పించారు. ఈవిగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయటం వల్ల పర్యావరణానికి ఎలాంటి హానీ ఉండబోదని నిపుణులు పేర్కొంటున్నారు. పూర్తిగా తయారైన తర్వాత వాటర్ విగ్రహాలకు వాటర్ పెయింట్స్ వేస్తారని, చూసేందుకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల్లాగే కనిపిస్తాయని, వాటర్ పెయింట్స్‌తో పర్యావరణానికి కూడా హానీ ఉండదని చెబుతున్నారు.

వంద విగ్రహాలు తయారు చేశాం.



భక్తుల అభిరుచులకు అనుగుణంగా విగ్రహాలను తీర్చిదిద్దుతున్నాం. ఈసారి బాహుబలి, హన్మంతునిపై వినాయకుడు విహరించే విగ్రహాలను ప్రత్యేకంగా తయారు చేశాం. యైంటిక్లయిన్ కాలనీతోపాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా ఈ సంవత్సరం ఆర్డర్లు వచ్చాయి. మూడు నెలల నుంచి ఇదే పనిలో ఉన్నాం.

– సుజయ్‌పాల్, కోల్‌కత్తా

మట్టి విగ్రహాలకే విద్యుత్ అనుమతి



మట్టి విగ్రహాలను నెలకొల్పుతేనే సంస్థ పరంగా విద్యుత్ అనుమతి ఇస్తాం. లేని పక్షంలో విద్యుత్ కనెక్షన్ ఇచ్చే ప్రసక్తేలేదు. పర్యావరణ పరిరక్షణకు ఎన్నో వ్యయప్రయాసల కోర్చి విగ్రహాల తయారీ ఇక్కడ చేపట్టాం. అందరూ సహకరించాలి. మట్టి వినాయకులనే పూజించాలి.

– విజయబాబు, ఆర్జీ–2 జీఎం

ఎస్టీపీపీ కాంట్రాక్ట్ కార్మికుల బాధ్యత సింగరేణిదే

జాతీయ కనీస వేతన సలహామండలి చైర్మన్ గోవర్ధన్



మాట్లాడుతున్న గోవర్ధన్

జైపూర్(మంచిర్యాల జిల్లా): సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ) కాంట్రాక్ట్ కార్మికుల బాధ్యత సింగరేణి యాజమాన్యమే తీసుకోవాలని జాతీయ కనీస వేతన సలహా మండలి చైర్మన్ ఆవుల గోవర్ధన్ సూచించారు. కనీస వేతనాలను తక్షణం అమలు చేయాలని చెప్పారు. జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటులో మంగళవారం ఆయన పర్యటించారు. స్థానిక అతిథి గృహం ఆవరణలో ఆయా ఏజెన్సీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో ముఖాముఖిగా చర్చించారు. కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యలను విన్నవించారు. అర్హత ఉన్నా స్కిల్డ్ వేతనాలు చెల్లించడం లేదని, పని స్థలాల్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, ప్రతి నెలా వేతనాలు సక్రమంగా అందించడం లేదని చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం గోవర్ధన్ మాట్లాడుతూ జనవరి 19వ తేదీ నుంచి పెరిగిన వేతనాల ప్రకారం పెండింగ్ వేతనాలను చెల్లించాలని సూచించారు. కార్మికులకు బోనస్ చెల్లించాలని, అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. కాంట్రాక్ట్ కార్మిక కుటుంబాల కోసం ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎస్టీపీపీ ఈడీ సంజయ్‌కుమార్‌సూర్, జీఎం రాజేశ్‌తో సమావేశమై పవర్ ప్లాంట్ విద్యుత్ ఉత్పత్తి, కార్మికుల సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను సన్మానించారు. సీఐటీయూ నాయకులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. బీఎంఎస్ రాష్ట్రకార్యదర్శి పులి రాజిరెడ్డి, జాతీయ కమిటీ సభ్యులు భూర్ల లక్ష్మీనారాయణ, బీజేపీ దళితమోర్చ రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, డీవైజీఎం పర్సనల్ సాయికృష్ణ, పర్సనల్ మేనేజర్ చారి, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జెండా ఎగురవేస్తాం

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు



మాట్లాడుతున్న సాయిబాబు

సెంటినరీకాలనీ(పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో గుర్తింపు సంఘంగా సీఐటీయూ జెండా ఎగురవేసి తీరుతామని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు తెలిపారు. మంగళవారం సీఐటీయూ 4వ రాష్ట్ర మహాసభలను సెంటినరీకాలనీలోని కమ్యూనిటీహాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్ని 44 కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా సవరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికే బొగ్గు రంగంలో 20 శాతం వాటాలను విక్రయించిందన్నారు. కార్మిక సమస్యలపై ఒక్క సీఐటీయూకు మాత్రమే చిత్తశుద్ధి ఉందన్నారు. కోలిండియాలో బొగ్గుగని కార్మికుల డిమాండ్ల సాధన, వేజ్ బోర్డులో సంఘం క్రియాశీలక పాత్ర పోషించడాన్ని సంస్థలో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపు నిచ్చారు. ఎన్నికల్లో అన్ని ఏరియాల్లో గెలుపునకు ఇక్కడి నుంచే నాంది పలకాలని ఆయన అన్నారు.

పోరాటాల ఘనత సీఐటీయూదే..

సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు టి. రాజారావు మాట్లాడుతూ జేబీసీసీఐ నుంచి సింగరేణిని విడదీయాలనే కుట్రను భగ్నం చేసి, కార్మిక సంఘాలను ఐక్యం చేసి జేబీసీసీఐలో కొనసాగే విధంగా విజయం సాధించిన ఘనత సీఐటీయూదేనని అన్నారు. సకల జనుల సమ్మె వేతనాల చెల్లింపు సందర్భంగా లెక్కింపులో అవకతవకలను వెలికితీసి, పది వేల మంది కార్మికుల్లో 3500మందికి తిరిగి చెల్లింపులు చేపట్టేవిధంగా కృషిచేశామన్నారు. సెక్యూరిటీ, షాంపిల్ మజ్దూర్, పారా మెడికల్ సిబ్బందికి కేడర్ స్కీం అమలు చేయాలని కొత్తగూడెం హెడ్డాఫీస్ వద్ద ధర్నా నిర్వహించగా.. కేడర్ స్కీం అమలైందన్నారు. సీఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు రాజారావు, ఎస్సీఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహారావు, నాయకులు మధు, బుర్ర తిరుపతి, బేగ్, కొమరయ్య, ఎస్ఎస్ రెడ్డి, ఎం. శ్రీనివాస్, మొగిలి, సుధాకర్, కుమార్ పాల్గొన్నారు.

హెచ్ఎంఎస్‌ను గెలిపించండి

సంఘం ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్



కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానిస్తున్న రియాజ్

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): కార్మికుల పక్షాన నిలబడి పోరాడే తమనే ఎన్నికల్లో గెలిపించాలని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు యూనియన్‌గా గెలిచే సత్తా హెచ్ఎంఎస్‌కే ఉందన్నారు. ప్రశ్నించే నాయకత్వంపై గొంతు నొక్కే ప్రయత్నంలో భాగంగా యాజమాన్యం బదిలీల అస్త్రాన్ని ప్రయోగించిందన్నారు. దీన్ని కార్మిక వర్గం గమనిస్తోందన్నారు. టీబీజీకేఎస్ గుర్తింపు యూనియన్‌గా ఉన్న కాలంలో కార్మికులకు చేసిందేమి లేదన్నారు. వారసత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిందని ఆరోపించారు. గుర్తింపు సంఘం ఎన్నికలను కూడా వాయిదా వేయాలని కుట్రపన్నిందన్నారు. నాయకత్వ విభేదాలతో ముందుకు సాగుతున్న టీబీజీకేఎస్‌ను కార్మికులు నమ్మవద్దన్నారు. ఈ సందర్భంగా యూనియన్‌లో చేరిన వకీల్‌పల్లిగనికి చెందిన 17మంది కార్మికులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు దశరథంగౌడ్, వీరస్వామి, ఆయాజ్, పినకాసి మొగిలి, కొమ్ము మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

హలో సాక్షి..
కాటారం : 9494784542,
కాళేశ్వరం : 9885896986,
మల్హర్ : 9885388383,
మహాముత్తారం : 9666929757,
పలిమెల : 9441731235,
మహదేవపూర్: 8008252171
9440660202

సాక్షి జయశంకర్
బుధవారం | ఆగస్టు | 23 | 2017
మన కాటారం


నీరు కలుషితమవుతోంది...



మహాముత్తారం: మండలంలోని కనుకునూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సింగంపల్లి గ్రామ వాటర్ ట్యాంకు గేట్‌వాల్వ్ చుట్టూ మురికి నీరు నిలిచింది. వర్షం కురిసినప్పుడు గేట్‌వాల్వ్ నిండుతోంది. గ్రామానికి మంచి నీటిని సరఫరా చేసే క్రమంలో మురికినీరు అందులోకి చేరి మంచినీరు కలుషితమై.. నీళ్లు వాసనవోస్తోంది. పంచాయతీ అధికారులు స్పందించాలి.

వాట్సప్ చేయండి.. మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9963302807

చెలిమ నీరే దిక్కు..

- పనిచేయని తాగునీటి పథకాలు
- ఇబ్బందుల్లో గిరిజనులు



లంబాడపల్లెలో పనిచేయని శుద్ధజల కేంద్రం



చెలిమలోంచి నీటిని తోడుకుంటున్న గిరిజనులు

మహాముత్తారం:

మారుమూల గ్రామాల్లో వానాకాలంలోనే దాహం కేకలు మొదలయ్యాయి. గిరిజన గ్రామాల్లో చుక్క తాగు నీరు దొరుకక గ్రామీణులు ఇబ్బందిపడుతున్నారు. కనిపించని తాగునీటి పథకాలు ఉన్నా చుక్క నీరు వదల్చని దైన్యం. ఎటు తిరిగి మళ్లీ ఊట చెలిమ నీళ్లే దిక్కవుతున్నాయి. అధికారులు, ప్రజలు ప్రజల దాహార్తి గురించి పట్టించుకోవడం లేదు. మండలంలోని కొర్లకుంట గ్రామపంచాయతీ గిరిజనుల తాగునీటిపై సాక్షి ఫోకస్

కొర్లకుంట గ్రామపంచాయతీలో అనుబంధ గ్రామాలు మూడు. అవి నాయికపుపల్లె, లంబాడపల్లె, మాదారం. ఆయా తాగునీటి పథకాలు 1, మూలకుపడ్డ శుద్ధ జలకేంద్రం, చేతి పంపులు 8ఉన్నాయి. 2చేతి పంపులు తప్ప మిగతావి తాగు నీటికి పనికిరావు. మహాముత్తారం మండలంలోని కొర్లకుంట గ్రామపంచాయతీలో మూడు అనుబంధ గ్రామాలు ఉన్నాయి. మాదారం, నాయికపుపల్లె, లంబాడీపల్లె ఒక్కటి కూడా తాగునీటి పథకం లేదు. మాదారంలోని ఒకే ఒక వాటర్ ట్యాంకు నుంచి పైప్‌లైన్ ద్వారా నాలుగు గ్రామాలకు మంచినీటి సరఫరా ఆవుతోంది. ఆ పైప్‌లైన్ చెడిపోవడంతో ప్రజలు నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నీరు సరిపోకనే

శుద్ధజల కేంద్రం ద్వారా మంచినీటి సరఫరా చేస్తుండే వారం. కానీ బోరునుంచి గ్రామస్తులకు సరిపోయో నీరు రాకపోవడంతో నిలిపివేశాం.

- మల్లికార్జున్, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి, కొర్లకుంట

గోదావరి తీరాన్ని పరిశీలించిన డీఎస్పీ



గోదావరి తీరం వద్ద డీఎస్పీ కేఆర్‌కే ప్రసాద్‌రావు

కాళేశ్వరం: ఈనెల 25 నుంచి కొలువుదీరనున్న గణనాథుల విగ్రహాలను తొమ్మిది రోజుల పాటు పూజించి అనంతరం గోదావరిలో నిమజ్జనం చేస్తారు. విగ్రహాల నిమజ్జన నేపథ్యంలో కాటారం డీఎస్పీ కేఆర్‌కే ప్రసాద్‌రావు గోదావరి పుష్కర ఘాట్లను పరిశీలించారు. మంగళవారం సాయంత్రం మహదేవపూర్ సీఐ రమేష్‌తో పాటు ఆయన కాళేశ్వరంలోని గోదావరి తీరాన్ని సందర్శించి ఘాట్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. గోదావరి వద్ద నిమజ్జనం ఎలా చేయాలి. గోదావరి ఉధృతి ఉంటే ఏవిధంగా నిమజ్జనం చేయాలో అనే విషయాన్ని స్థానికులతో చర్చించారు. నాటు పడవల సాయంతో లోతు ప్రవాహానికి తీసుకు వెళ్లి భారీ వినాయక విగ్రహాలను వదిలేయాలని సూచించారు. నిమజ్జన ఏర్పాట్లపై సమీక్షించారు. 24న సాయంత్రం కాళేశ్వరంలో గోదావరి తీరం వద్ద గల దుకాణాదారులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, కాళేశ్వరాలయం అధికారులు, పోలీసులతో సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు కాళేశ్వరం దేవస్థానం ఈఓ బుర్రి శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

లోకల్ వాయిస్

స్వర్ణకారులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి



మహాముత్తారం: మార్కెట్‌ల్లో కార్పొరేట్ జ్యువెల్లరీ షాపులు అధికమై పోయాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని స్వర్ణకారులకు పనిలేక చితికి పోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం స్వర్ణకారులకు ప్రత్యేక ప్యాకేజీని కేటాయించాలి. నిరుపేద స్వర్ణకారులందరికీ సబ్సిడీపై రుణాలు అందించి ఆదుకోవాలి.

- పూసాల గణపతి, స్వర్ణకారుడు, ములుగుపల్లి

న్యూస్ బాక్స్

విశ్వబ్రాహ్మణుల ధర్నా

మహదేవపూర్: విశ్వ బ్రాహ్మణులు, హిందువుల మనోభావాలను కించపరిచేలా ఉన్న కథనాన్ని టీవీ9లో ప్రసారం చేసిన రవిప్రకాష్‌పై కేసు నమోదు చేయాలని, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మహదేవపూర్‌లో విశ్వ బ్రాహ్మణులు 363 జాతీయ ధర్నా చేశారు. రాస్తారోకో నిర్వహించారు. ర్యాలీ తీశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు పోలోజు వెంకటేశ్వర్లు, కార్యదర్శి పాలిక గణపతి, కోషాధికారి సత్యనారాయణ, జిల్లా నాయకులు, విశ్వబ్రాహ్మణులున్నారు.

పది ఎకరాల భూమిని కేటాయించాలి

కాటారం: గొర్ల, మేకల మేత కోసం సహకార సంఘాలకు పది ఎకరాల భూమి కేటాయించేలా 1996లో ప్రభుత్వాలు జారీ చేసిన జీవో 359ను ప్రభుత్వం అమలు చేయాలని అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షుడు గడ్డం చంద్రయ్యయాదవ్, యూత్ అధ్యక్షుడు గడవేణ దేవేందర్‌యాదవ్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం యాదవులను ప్రోత్సహించే విధంగా గొర్రెల యూనిట్లను అందజేయడం హర్షనీయం అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గొర్రెలకు మేతను అందజేయడానికి స్థలం లేకపోవడంతో కాపర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. భూమి మంజూరుతో పాటు నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. సమావేశంలో సంఘ నాయకులు మొగిలి సమ్మయ్యయాదవ్, అత్మకూరి స్వామియాదవ్, అప్పాల భూమేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

కాటారం: కొత్తపల్లి లంబాడతండాలో మంగళవారం కాటారం సీఐ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గుడంబా స్థావరాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. తండాలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు ఉదయం పోలీసులు ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. బెల్లం పానకం, గుడుంబా, బెల్లం, పటికను గుర్తించారు. 15వేల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు సీఐ శంకర్‌రెడ్డి, ఎస్సై టి.కిరణ్ తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

తపాలా ఉద్యోగుల వినూత్న నిరసన



వంటావార్పు చేస్తున్న ఉద్యోగులు

కాటారం: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో తపాలా ఉగ్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీస్ ఎదుట ఉద్యోగులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహించారు.మురళి, పుల్లారెడ్డి, లింగయ్య, జహీర్, రాజబాబు, గోవర్దన్‌రెడ్డి, శంకరయ్య, నారాయణ, సమ్మయ్య, సంపత్, గురుముల్, సంపత్, రఫీ, రఘు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



న్యూస్ బాక్స్

ఎద్దు మృతి

మల్హర్: మండలంలోని రుద్రారం గ్రామంలో అజ్మీరా శంకర్‌నాయక్‌కు చెందిన ఎద్దు వింత వ్యాధితో మంగళ వారం మృతి చెందింది. బాధితుడి వివ రాల ప్రకారం ఉదయం ఎద్దు కడుపు వాపు వచ్చి నోటి నుంచి నురగ వచ్చిందని పేర్కొన్నారు. గమనించిన స్థానిక వైద్యుడ్ని సంప్రదించి చికిత్స చేయించినట్లు వివరించారు. కానీ వ్యాధి తగ్గక పోవడంతో ఎద్దు మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశాడు. 30వేలు వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని శంకర్‌నాయక్ కోరారు.

కాళేశ్వరం బస్టాండ్‌ను పరిశీలించిన డీఎం

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళే శ్వరంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను భూపాలప ల్లి ఆర్టీసీ డీఓ మేనేజర్ రఘు పరిశీలిం చారు. మంగళవారం సాయంత్రం ఆయన బస్టాండ్‌లో రాత్రివేళల్లో నిద్రించే డ్రైవర్లకు సౌకర్యార్థం ఫ్యాన్స్, లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో తమ భూపాలపల్లి ఆధీనంలోకి బస్టాండ్ రానున్నట్లు పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో పర్యవేక్షణ బాధ్యతలు వస్తాయని తెలిపారు. ప్రస్తుతం కరీంనగర్ ఆర్ఎం పరిధిలోనే ఉన్నట్లు తెలిపారు. ఆయన వెంట ఆలయ మాజీ ధర్మకర్త మెంగాని అశోక్ ఉన్నారు.

సెమిస్టర్ విధానం

మహదేవపూర్(మంథని): అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2017–18 విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధా నాన్ని అమలు చేయనుందని మహదేవ పూర్ అధ్యయన కేంద్రం సమన్వయకర్త యాఖూబ్ ఓ ప్రకటనలో తెలిపారు. యూజీసీ నిబంధనలు మేరకు విశ్వవిద్యా లయం సీబీసీఎస్ విధానానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. డిగ్రీ కోర్సుల్లో చేరే విద్యార్థులు ఛాయిస్ బేస్ట్ క్రెడిట్ సిస్టమ్ క్రింద సబ్జెక్టుల్ని ఎంపిక చేసు కోవాల్సి ఉంటుందని సూచించారు. డిగ్రీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు పొందేందుకు ఈ నెల 24 వరకు గడువు ఉందని, బీఏ, బీకాం, బీఎస్సీ, ఎం.ఏ, ఎమ్‌కాం, ఎంబీఏ, ఎమ్మెస్సీ పలు డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. 24 తర్వాత చేరే వారు అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

క్రీడోత్సవాలు ప్రారంభం

మహదేవపూర్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల బాలికల క్రీడోత్స వాలు మంగళవారం మహదేవపూర్‌లో ప్రారంభమయ్యాయి. 14 ఏళ్ల లోపు, 17 ఏళ్ల బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడోత్సవాలను ఏర్పాటు చేశారు. మండ లంలోని కాళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన బాలికల ఆశ్రమ పాఠ శాల, మహదేవపూర్ బాలికల ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ, సూరారం, అంబట్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులు, మండలంలోని అన్ని పాఠశా లల విద్యార్థులు క్రీడోత్సవాల్లో పాల్గొ న్నారు. ఎంపీపీ వసంత, జడ్పీటీసీ హసీనాభాను, సర్పంచ్ రాజబాపు, ఇన్ చార్జి ఎంఈఓ విజయమోహన్, హెచ్ ఎంలు భారతి, వేణుకుమార్, పీడీలు ఉన్నారు.



బడికి ఎలా వెళ్లేది..?

మహాముత్తారం: మండలంలోని కొర్లకుంట గ్రామపంచాయతీ పరిధి లంబాడీతండాలోని ప్రభుత్వ పాఠ శాల ఎదుట మురుగునీరు నిలుస్తోంది. దీంతో రోడ్డంతా బురదమయమవుతోంది. నాలుగు రోజుల నుంచి పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రూ.14కోట్లతో అభివృద్ధికి ప్రణాళికలు

- పలిమెల – ముకునూరు రోడ్డుకు అటవీశాఖ అనుమతులు రాలేదు
- మండల పరిషత్ బిల్డింగ్ సకాలంలో పూర్తిచేస్తాం
- పంచాయతీరాజ్ డీఈఈ సాయిలు



మాట్లాడుతున్న పీఆర్ డీఈఈ సాయిలు, డీఎం

మహదేవపూర్: మహదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళేశ్వర – ముక్తీశ్వరస్వా మి ఆలయ అభివృద్ధికి రూ.14 కోట్లతో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని పంచాయతీరాజ్ డీఈఈ సాయిలు తెలిపారు. మహదేవపూర్ ప్రెస్‌క్లబ్ లో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థా పన చేసిన సమయంలో ప్రకటించిన రూ.25 కోట్లలో పంచాయతీ రాజ్‌శాఖ ద్వారా రూ.14 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. రూ.14 కోట్ల పనులను ప్రతిపాదనలు సిద్ధం చేశామని, త్వర లోనే టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కాళేశ్వరం ఆలయ ప్రధానగోపురం ఎదుట ఫ్లోరింగ్ పనులకు రూ.50లక్షలు, భక్తులకు ఆనందం భోజనశా లకు రూ.110 లక్షలు, భక్తులు సేదతీరేందుకు 15 గదుల నిర్మాణానికి రూ.100 లక్షలు, ఆలయ ప్రాంగ ణంలో క్యూ కాంప్లెక్స్, స్టీల్ క్యూలైన్ల నిర్మాణానికి రూ. 100 లక్షలు, గోదావరి తీరంలో అపరఖర్మ మంటపం నిర్మాణానికి రూ.150 లక్షలు, దుకాణ సముదాయ నిర్మాణానికి రూ.50 లక్షలు, కార్యాలయ నిర్మాణానికి రూ.35 లక్షలు, పార్కింగ్ స్థలం అభివృ ద్ధికి రూ.10 లక్షలు, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పా టుకు రూ. 5 లక్షలు, ల్యాండ్ స్కేపింగ్, ఉద్యానవనం అభివృద్ధికి రూ.10 లక్షలు, భక్తులకు యాత్రి నివాస్ వసతి సౌకర్యం కోసం 100 గదుల నిర్మాణానికి రూ. 800 లక్షలు, ఆదిముక్తేశ్వరస్వామి ఆలయం వద్ద డార్మె టరీ, క్లాక్‌రూం నిర్మాణానికి రూ. 50 లక్షలు, గోదావరి తీరంలో దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులకు రూ.20 లక్షలు, కాళేశ్వరం బస్టాండ్ వద్ద ఉన్న స్వాగత ద్వారం వద్ద నుంచి గోదావరితీరం వరకు రోడ్డు వెడల్పు కోసం రూ.120 లక్షలుతో ప్రతిపాదనలు సిద్ధ చేశామని వివరించారు.

త్వరలో పనులు చేపడతాం..

త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభిస్తామన్నారు. పలిమెల నుంచి ముకునూరు వరకు కామన్‌పల్లి మీదుగా ప్రధాన మంత్రి సడక్ యోజన పథకం క్రింద రూ.10.09 కోట్లతో ప్రారం భించిన రోడ్డు నిర్మాణం పని తాత్కాలికంగా ఆగిందని పేర్కొన్నారు. అటవీశాఖ అనుమతులు రాగానే ప్రారం భిస్తామన్నారు. 2013లో మంజూరు అయిన ఈ పని 6.2 కి.మీ. పూర్తి చేశామని, మరో 4.9 కి.మీ. రిజర్వు ఫారెస్టులో ఉన్నందున అటవీశాఖ అనుమతి లేక నిలిపివేశామని అన్నారు. మహదేవపూర్ బట్టికొట్టు వద్ద నిర్మిస్తున్న రెండుపడకల ఇళ్ల నిర్మాణ పనులు వేగ వంతంగా జరుగుతున్నాయని అన్నారు. ఆయన వెంట పీఆర్ డీఎం ఇసాక్‌హుస్సేన్ ఉన్నారు.

ఒక టీకాతో రెండు వ్యాధులు దూరం

కాటారం: ఒక్క ఎంఆర్ టీకా ద్వారా చిన్న పిల్లల్లో అధికంగా సక్రమించే తట్టు, రుబెల్లా లాంటి వ్యాధు లను తరిమికొట్టవచ్చని జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్య అన్నారు. మండలంలోని గంగారం, ఒడిపి లవంచ గ్రామాల్లో కొనసాగుతున్న ఎంఆర్ టీకాల వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమం పూర్తి స్థాయిలో కొనసాగుతుందన్నారు. డీఎంఎచ్ఓ వెంట మండల వైద్యాధికారి ఉమాదేవి సిబ్బంది ఉన్నారు.

మల్హర్‌లో..

మల్హర్: మండలంలోని మల్లారం, తాడిచర్లలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం 451 మంది పిల్లలకు మీజిల్స్ టీకాలు వేసినట్లు మండల వైద్యాధికారి గోపీనాథ్ తెలిపారు. టీకాల విషయంలో ఏలాంటి అనుమానాలు పెట్టుకోవ ద్దన్నారు. ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

విలాసాగర్‌లో గ్రామసభ



దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

కాటారం: పహాణీల ప్యూరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా మంగళవారం మండ లంలోని విలాసాగర్‌లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. కొన్ని రోజులుగా గ్రామంలోని భూముల వివరాలు, సాగు చేస్తున్న వారి వివరాలను సదరు వీఆర్వోలు సేకరించారు. ఆ వివరాల ఆధా రంగా గ్రామసభ నిర్వహించి పలు సవరణలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసాచార్య మాట్లాడారు. గ్రామంలోని భూ వివరాలకు సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో ఏదైనా మార్పులు చేర్పులు ఉంటే సవ రించడం కోసం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వీఆర్వో తిరుపతిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుపై దిగబడిన లారీలు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని ఎస్సీకాలనీలోని ఇరుకు రోడ్డులో ఇసుక లారీలు దిగబడ్డాయి. మంగళవారం ఉదయం నుంచి లారీలు రోడ్డుపై అడ్డంగా దిగబడడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపో యాయి. రెండు లారీలు దిగబడడంతో 363 రహదారిపైన తెలంగాణ – మహారాష్ట్రలకు వెళ్లే వాహనాలు, ఆర్టీసీ బస్సులు సుమారు నాలుగు గంటల కుపైగా నిలిచాయి. దీంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు.

తపాలా ఉద్యోగుల వివక్ష ఎందుకు?

మహాముత్తారం: దేశ వ్యాప్తంగా ఉన్న రెండు లక్షల 67వేల మంది గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో కేంద్ర ప్రభుత్వం పూర్తి వివక్ష చూపుతోందని మంథని డివిజన్ కార్యదర్శి కుడుదుల కిష్టయ్య ఆరోపిం చారు. మహాముత్తారం మండల కేంద్రానికి వచ్చిన ఆయన సాక్షితో మాట్లా డారు. వారం రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా కేంద్రం స్పందించకపో వడం శోచనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన చంద్ర కమిషన్ రిపోర్టు సమర్పించి పది నెలలు గడిచినా అమలుచేయకపోవడం గ్రామీణ తపాలా ఉద్యోగులపై వివక్షకు నిదర్శనమన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: ఉపాధి హామీ
ఏపీఓ రాజయ్య



మహాముత్తారం:

ప్రశ్న: ఇంకుడుగుంతలు తవ్వుతున్న వారికి బిల్లులు చెల్లించారా?

జవాబు: మండలంలోని వివిధ గ్రామాల్లో 541 మంజూరు కాగా ఇప్పటి వరకు 30పూర్తయ్యాయి. వాటికి బిల్లులు చెల్లించాం. మిగతావి నిర్మాణ దశలో ఉన్నాయి. అవి పూర్తి కాగానే బిల్లు లు చెల్లిస్తాం.

ప్రశ్న: త్వరలో ఉపాధి కూలీలకు బ్యాంకుద్వారా బిల్లులు చెలిస్తామం టున్నారు. చెల్లిస్తారా?

జవాబు: కూలీలు తమ బ్యాంక్ ఖాతాను జిరాక్సులతో పాటు అకౌం టును అప్‌లోడ్ చెయాల్సి ఉంటుంది. అప్పుడే బ్యాంకుద్వారా కూలీల డబ్బులు వారివారి ఖాతాల్లో డబ్బులు జమవుతాయి.

ప్రశ్న: మొక్కల సంరక్షణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

జవాబు: మొక్కల సంరక్షణకు కూలీల ద్వారా కంచెలను ఏర్పాటు చేస్తు న్నాం. వాటి ఆధారంగా లబ్ధిదారులకు బిల్లు చెల్లిస్తున్నాం. ఇప్పటి వరకు మండలంలో వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా 2ల క్షల 45వేల మొక్కలు నాటాం.

హలో సాక్షి..
ములుగు : 9705074445
వెంకటాపూర్(ఎం): 9705346437
మంగపేట : 9676267545
తాడ్వాయి : 9441332695
ఏటూరునాగారం : 9440227252
గోవిందరావుపేట : 9705346436
కన్నాయిగూడెం : 9494803064
వాజేడు : 9603344011
వెంకటాపురం(కె) : 9160781410



డ్రెయినేజీల నిర్వహణ అధ్వానం



ములుగు రూరల్: మండలకేంద్రంలోని రామలయం ఎదురు గల్లి నుంచి పెద్దమ్మగడ్డకు వెళ్లే దారిలో డ్రెయినేజీ నిండి మురుగునీరు రోడ్డుపై పారుతోంది. రోడ్డుపై నిలిచిన వ్యర్థాలతో దోమలు వ్యాపిస్తున్నాయి. దుర్వాసన వెదజల్లుతోంది. కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు మురికి కాలువలను శుభ్రం చేయించాలి.

– మేడికొండ వెంకట్‌రెడ్డి, ములుగు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9959916565

వరుస వర్షాలు.. పత్తికి పాట్లు

- భారీ వర్షాలతో వడలిపోయిన మొక్కలు
- అధిగమించవచ్చని వ్యవసాయ అధికారుల సూచనలు





పూర్తిగా వాలిపోయిన మొక్క, వడతెగులు ఆశించిన పత్తి చేను

ములుగు:
మొన్నటి వరకు ఏపుగా పెరిగిన పత్తి చేన్లు ఇటీవల వరుసగా కురిసిన వర్షాలతో తెగుళ్ల బరిన పడుతున్నాయి. భారీ వర్షాలతో పత్తి చేన్లలోకి నీరు చేరి పంటకు వడలు తెగులు తగిలింది. అప్పటి వరకు ఏపుగా పెరిగిన మొక్కలు ఒక్క సారిగా వాడిపోవడం ప్రారంభమయ్యాయి. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. వందలాది ఎకరాల్లో మొక్కలు వడలిపోతున్నాయి. దీంతో రైతుల్లో కంగారు మొదలైంది. వ్యవసాయ అధికారుల సూచన మేరకు రక్షణ చర్యలు తీసుకుంటే నాలుగు నుంచి ఐదు రోజుల్లో మొక్కలు యధాస్థితిని చేరుకుంటాయని అధికారులు చెబుతున్నారు.

పోషక లోపం..

పత్తిచేన్లలో నీళ్లు నిలిచిఉండడం వల్ల మొక్కలకు సరైన పోషకాలు అందకుండా పోతాయి. దీంతో మొక్కలు వడలిపోతాయని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. మొక్క వేరు భాగంగాలో నీరు నిల్వ ఉండడంతో మొక్క సూర్యరశ్మిని, ఆహారాన్ని అందుకోలేదు. కాస్త ఎండలు రాగానే పొలాన్ని ఆరబెట్టి పై మందులు పిచికారీ చేస్తే ఫలితం ఉంటుంది.

నివారణ చర్యలు

వడలిపోతున్న మొక్కలకు పైమందులుగా 19–19–19 మందు, కార్బండిజమ్ మందును పిచికారీ చేసుకోవాలి. లీటరు నీటిలో 10 గ్రాములు 19–19–19 మందు, ఒక గ్రాము కార్బండజిమ్ కలిపి పిచికారి చేసుకోవాలి. ఒక వేళ మొక్కలు ఎక్కువ శాతం వడలిపోతే కార్బండజిమ్‌ను మొక్క మొదళ్ల భాగంలో పూయాలి.

ఆందోళన వద్దు



పత్తి చేన్లలో నీరు నిల్వ ఉండి మొక్కలు వడిలిపోవడం సాధారణమే. దీనిని వడల తెగులు అంటారు. రైతులు కంగారుపడాల్సిన పనిలేదు. మొక్కకుపై మందుగా 19–19–19, కార్బండిజమ్ మందులను అందించాలి. పిచికారీ పూర్తయ్యాకనాలుగు నుంచి ఐదు రోజలు మొక్క యథాస్థానానికి చేరుకుంటుంది. చేన్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి చేను ఆరేవిధంగా చూసుకోవాలి.

–పల్లె మోహన్, ఏఈఓ, ములుగు

క్రీడా నైపుణ్యం ప్రదర్శించాలి



పోటీలు ప్రారంభిస్తున్న ఎస్సై కృష్ణప్రసాద్

వాజేడు: ప్రతివిద్యార్థి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని వాజేడు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్, జెడ్పీటీసీ ధనలక్ష్మి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండలస్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎస్సై ప్రారంభించి మాట్లాడారు. ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, హెచ్‌ఎం నాగేశ్వరరావు పీఈటీ నాగలక్ష్మి ఉన్నారు.

రైతులకు పరిహారం చెల్లించాలి

గోవిందరావుపేట: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలవ్యాప్తంగా దెబ్బతిన్న పంటలను వెంకటరెడ్డి ఆధ్వర్యంలోని బృందం పరిశీలించింది. పస్రా సమీపంలోని సల్ల ఒర్రె, దయ్యాలవాగు ఉధృతితో పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. అధికారులు సర్వే చేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. చిట్టిబాబు, రామస్వామి, యాదిరెడ్డి, సాంబశివరావు పాల్గొన్నారు.

సమాచారం

ములుగు: సివిల్ ఆస్పత్రిలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఓపీ సేవలుంటాయి. ఎమర్జెన్సీ, ప్రసూతి 24గంటల వైద్య సదుపాయం ఉంటుంది. వార్డు డ్యూటీలో ఇద్దరు, ఓపీలో నలుగురు స్పెషలిస్టు డాక్టర్లు అందుబాటులో ఉంటారు.

గ్యాస్ సమాచారం: హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో మంగళవారం వరకు బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు బుధవారం నియోజకవర్గంలోని ములుగు, వెంకటాపురం, గణపురం, గోవిందరావుపేట, తాడ్వాయిలోని గ్రామాల్లో గ్యాస్ సరఫరా ఉంటుంది. ఆన్‌లైన్ బుకింగ్ కోసం 966023456గల నెంబర్‌లో సంప్రదించాలి. ఇతర సమస్యలు ఉంటే కార్యాలయంలో సంప్రదించాలి.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఎస్‌ఎస్‌తాడ్వాయి(ములుగు): ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు అన్నారు. మంగళవారం పీహెచ్‌సీలో ఐడియా సెల్యూలర్ కంపెనీ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన హెల్త్ ట్యూబ్ టెస్ట్ కిట్స్ సేవలను పీఓ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ హెల్త్ క్యూబ్ సేట్‌తో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 30 రకాల పరీక్షలు చేయనున్నట్లు ఆయన వివరించారు. గుండె, రక్త పరీక్షలు, షుగర్, కిడ్నీ, డెంగీ, మాలేరియా, టైపాయిడ్, చికన్ గున్యా, ఇతర పరీక్షలు నిర్వహించనునన్నట్లు పేర్కొన్నారు. రోగులు సద్వినియో గం చేసుకో వాలని పీఓ కోరారు. ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ క్రాంతికుమార్, ఐడియా సెల్యూలర్ వరంగల్ జోనల్ మేనేజర్ జగన్మోహనరెడ్డి పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



హెల్త్ క్యూబ్ టెస్ట్ కిట్టును ప్రారంభిస్తున్న పీఓ

ఏటూరునాగారం: ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రి, మంగపేట, వెంకటాపురం (కె), కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు మంగళవారం సామాజిక ఆస్పత్రిలో పీఓ చేతుల మీదుగా అందజేశారు.

వ్యాక్సిన్లు తప్పనిసరిగా వేయించాలి

ములుగు రూరల్: మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్లు తప్పకుండా వేయించాలని రాయినిగూడెం పీహెచ్‌సీ వైద్యుడు అజ్మీరా చందూనాయక్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల, భవాణి పాఠశాలలో మంగళవావారం విద్యార్థులకు వ్యాక్సిన్లు వేశారు. చందూనాయక్ మాట్లాడు తూ వ్యాక్సిన్ వేసిన రోజు పాఠశాలకు హాజరుకాని విద్యార్థులకు సెప్టెంబర్ 22న వేయనున్నట్లు తెలిపారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ విజేందర్, ఏఎన్‌ఎంలు స్వరూపరాణి, సమ్మక్క, హెల్త్ అసిస్టెంట్లు తిరుపతి, రాజయ్య పాల్గొన్నారు.

బాండ్ మిర్చి ఇవ్వాలని ఆందోళన

వాజేడు: బాండ్ మిర్చి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వాజేడు మండల పరిధిలోని పూసూరు వద్ద గోదావరి బ్రిడ్జిపై వాజేడు, వెంకటాపురం రైతులు ఘంగళవారం ఆందోళనకు దిగారు. బాండ్ మిర్చి సాగుకు అనుమతిని ఇవ్వడం లేదని ఎన్ని సార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేదని వారు ఆరోపించారు. ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్, తహసీల్దార్ అల్లోజు రమాదేవి నచ్చజెప్పినా వారు ఆందోళన విరమించలేదు. తహసీల్దార్ సబ్ కలెక్టర్ గౌతం కుమార్‌తో ఫోన్లో మాట్లాడి హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.



ఆందోళన చేస్తున్న రైతులు

నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి

గోవిందరావుపేట: గణపతి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని పస్రా సీఐ బాలాజీ సూచించారు. మండలవ్యాప్తంగా వినాయక ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలతో మంగళవారం ఎస్సై మహేందర్‌కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ఉత్సవకమిటీలు తప్పకుండా అనుమతులు తీసుకోవాలన్నారు.పాఠశాలలు, మసీదుల వద్ద విగ్రహాలను ఏర్పాటు చేయవద్దని కోరారు. డీజేలు పెట్టరాదని, విద్యుత్‌శాఖ అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు.

లోకల్ వాయిస్

డ్రెయినేజీలు నిర్మించాలి



ములుగు: గ్రామంలో డ్రెయినేజీలు లేకపోవడంతో రోడ్ల పైకి మురికి నీరు చేరుతోంది. గ్రామంలో కొన్ని కాలనీల్లో మాత్రమే డ్రెయినేజీలను నిర్మించారు. వర్షపు నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జగ్గన్నపేట నుంచి పులిగుండం వెళ్లేదారికి డ్రెయినేజీతో పాటు నల్లా కలెక్షన్‌లను ఏర్పాటు చేయాలి.

– కవ్వంపల్లి సారయ్య, జగ్గన్నపేట

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



జయజానకీ నాయక
తిరుమల కళామందిర్ (ములుగు)
11.30, 2.30, 6.30, 9.30
జయజానకీ నాయక
మేయర్ రంగా (వస్రా)
11.30, 2.30, 6.30, 9.30
గౌతమ్‌నంద
వెంకటేశ్వర (ఏటూర్‌నాగారం)
11.30, 2.30, 6.30, 9.30

పోడుచేస్తున్న ట్రాక్టర్ స్వాధీనం

మంగపేట: మండలంలోని కోమటిపల్లి సమీపంలోని రిజర్వు ఫారెస్టులో పోడు భూమిని చదునుచేస్తున్న ట్రాక్టర్‌ను మంగపేట డిప్యూటీ రేంజ్ అధికారి పోరిక జైసింగ్ ఆధ్వర్యంలో సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. చెరుపల్లి మీదుగా మంగపేట రేంజ్ కార్యాలయానికి ట్రాక్టర్‌ను తరలిస్తుండగా కోమటిపల్లి వాసులు అధికారులను అడ్డుకున్నారు. దీంతో వారి మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసుల సహకారంతో ట్రాక్టర్‌ను అధికారులు రేంజ్ కార్యాలయానికి తరలించారు.

26న సర్వసభ్య సమావేశం

ఏటూరునాగారం: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 26న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బండారి ప్రవీణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలి : పీఓ

గోవిందరావుపేట: వంద శాతం హరితహారం లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు అన్నారు. మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశహాలులో మంగళవారం ఎంపీడీవో వీ.వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హరితహారంలో భాగంగా మండలంలో 5లక్షల 20వేల మొక్కలు నాటడం లక్ష్యం ఇప్పటికే 3.27లక్షల మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. సెప్టెంబర్ 10 లోగా లక్ష్యం పూర్తి చేయాలన్నారు. జెడ్పీటీసీ నామవరపు విజయలక్ష్మి మాట్లాడుతూ లక్ష్యం అధిగమించేందుకు సహకరిస్తామన్నారు. తహసీల్దార్ రవిరాజ్‌కుమార్ రావు, ఏవో శ్రీనాథ్, ఏపీఎం నాగేశ్వరరావు, ఏపీవో రాజు, ఏఈవో బొబ్బా ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు నాలి సాంబలక్ష్మి, తాటి సాంబశివ రావు, లావుడ్యా సమ్మక్క, పిన్నింటి కవిత, జిమ్మ వరలక్ష్మి, పాలెం శోభారాణితో పాటు అటవీశాఖ ,ఈజీఎస్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

టీజేఎస్ఎఫ్ నియోజకవర్గ కో కన్వీనర్‌గా అభినాష్

వెంకటాపురం(ఎం): తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం (టీజేఎస్ఎఫ్) నియోజకవర్గ కో కన్వీనర్‌గా మండలకేంద్రానికి చెందిన పోషాల అభినాష్‌ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాయకులకు అభినాష్ కృతజ్ఞతలు తెలిపారు.

కొనసాగుతున్న తీజ్ ఉత్సవాలు



ములుగు రూరల్: మండలంలోని కాశిందేవిపేట గ్రామపంచాయితీ పరిధి రామయ్యపల్లి, జగ్గన్నపేట గ్రామపంచాయితీ పరిధి అన్నంపల్లి, పత్తిపల్లి పంచాయతీ పరిధి కొడిశలకుంటలో ఏడు రోజులుగా తీజ్ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. పెళ్లికాని యువతులు తీజ్ బుట్టలకు నీళ్ల చల్లుతూ సందడి చేస్తున్నారు. బుధవారం గన్‌గోర్, గురువారం తీజ్ బుట్టలను తెంపి స్థానిక చెరువుల్లో నిమర్జనం చేయనున్నారు.

ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్తులు



రోడ్డు పై బైఠాయించిన గ్రామస్తులు

వెంకటాపురం(కె): మండలపరిధిలోని బెస్తగూడెం, వాడగూడెం గ్రామస్తులు మంగళవారం వాడగూడెం గ్రామ సమీపంలో బైఠాయించి ఇసుక లారీలను అడ్డుకున్నారు. మరికాల ఇసుక రీచ్ నుంచి ఇసుకతరలిస్తున్న లారీలతో గ్రామాల్లోని రోడ్లు శిథిలమవుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. పంచాయతీ అధికారులు ఇసుక లారీల నుంచి వసూలు చేస్తున్న నిధులను పంచాయతీ అభివృద్ధికి కేటాయించాలన్నారు.

లారీలు అడ్డుకున్న వారిపై చర్య తీసుకోవాలి

మరికాల ఇసుక రీచ్ నుంచి ఇసుక తరలిస్తున్న లారీలను అడ్డుకున్న వారిపై చర్య తీసుకోవాలని మంగళవారం మరికాల ఇసుకరీచ్ సొసైటీ సభ్యులు వెంకటాపురం తహసీల్దార్ పాలకుర్తి భిక్షంకు వినతిపత్రం అందజేశారు.

క్రీడలతో మానసికోల్లాసం



ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

ఏటూరునాగారం: క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని కన్నాయిగూడెం ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ సంతోష్ అన్నారు. మంగళవారం కన్నాయిగూడెం మండలంలోని ఆశ్రమ పాఠశాలలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను సంతోష్‌ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు మండల స్థాయి సెలక్షన్స్ నిర్వహించామన్నారు. 14, 17 సంవత్సరాల బాల బాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన టీంలను డివిజన్ స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. గూర్రేవుల, ముప్పనపల్లి, తుపాకులగూడెం, లక్ష్మీపురం పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు నాగేంద్రస్వామి, కుమార్ , యాకరావు, పూల్‌సింగ్, శ్రీను, లక్ష్మయ్య, సత్యం, ప్రకాష్ పాల్గొన్నారు.

పచ్చదనం- పరిశుభ్రతపై అవగాహన

ములుగు: జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని మహర్షి కళాశాలలో పచ్చదనం- పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి, నీటి నిల్వలు లేకుండా శుభ్రం చేశారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ అభిషేక్, రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ సంజయ్, సుధాకర్, డైరెక్టర్లు వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

వాజేడు: మండలపరిధిలోని మండపాక వద్ద జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సతీష్ (24) చికిత్స పొందుతూ మృతి చెందాడు. సతీష్ బంధువు సంతోష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వాజెడు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ తెలిపారు. వెంకటాపురం మండలానికి చెందిన గుంజి లక్ష్మయ్య ఏటూర్‌నాగారం వైపు కారులో వస్తూ సోమవారం రాత్రి కమలాపురం వద్ద రఘు, సతీష్ ప్రయాణిస్తున్న బైక్ ఢీ కొట్టాడు. దీంతో క్షతగాత్రులు సతీష్, రఘును ఏటూరు నాగారం ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించే క్రమంలో సతీష్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఏటూరునాగారం: వాజేడు ఐకేపీ సీసీగా పనిచేస్తూ గత నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దబ్బగట్ల సూర్యనారాయణ కుటుంబానికి సీసీల ఒక్క రోజు వేతనం రూ. 19, 357లు పీఓ చక్రధర్‌రావు చేతుల మీదుగా మృతుడి కుటుంబానికి అందజేశారు. ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయి, మంగపేట, కొత్తగూడ, గూడూరు మండలాలకు చెందిన సీసీల ఒక్క రోజు వేతనాన్ని మృతుడి భార్య పద్మశ్రీకి ఇచ్చారు. ఏపీడీఓ నూరోద్దీన్ రూ. వెయ్యి అందజేశారు. డీపీఎం వేణుగోపాల్‌రెడ్డి, ఏపీ గోవింద్ చౌహన్, ఐకేపీ సీసీలు సత్యనారాయణరెడ్డి, జనార్దన్, శ్రీను, నర్సింహులు, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

దోమలను నిర్మూలిద్దాం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పీఓ చక్రధర్‌రావు

ఏటూరునాగారం: దోమలను నిర్మూలించి మలేరియాను నివారిద్దామనే నినాదంతో ఐటీడీఏ ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్లను మంగళవారం తాడ్వాయి మండల కార్యాలయంలో ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు ఆవిష్కరించారు. పీఓ మాట్లాడుతూ ఏజెన్సీలో దోమల నివారణ కోసం ఐటీడీఏ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు ఐటీడీఏ నిత్యం కృషి చేస్తోందన్నారు. వరంగల్ అర్బన్ జిల్లా మలేరియా అధికారి పైడిరాజు, ఎంపీడీఓ వసుమతి, డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతికుమార్, ఏడీఏ పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

ఎస్ఎస్ తాడ్వాయి: పత్తి పంటలకు సోకిన చీడ పీడల నివారణకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఏటూరునాగారం ఏడీఏ సుధాకర్ సూచించారు. మండలంలోని పత్తి పంటలను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదోమ వల్ల ఆకులు కిందకు ముడుచుకొని ఎర్రబడతాయని దీని నివారణకు ఎకరానికి 400 మిల్లీలీటర్ల మోనోక్రోటోఫాస్‌తో పాటు 300 గ్రాముల అసిఫేట్‌ను కలిసి పిచికారి చేయాలని సూచించారు. ఆయన వెంట ఏఈఓ పోరిక జైసింగ్, ఏఈఓ రవికుమార్, రైతులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీని బలోపేతం చేయాలి



వెంకటేష్‌కు కండువా కప్పుతున్న ఖైసర్‌పాషా

ఏటూరునాగారం: వైఎస్సార్‌సీపీని బలోపేతం చేయాలని మండల అధ్యక్షుడు ఖైసర్‌పాషా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీని బలోపేతం చేసేందుకు అందరు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధుల వాపిస్తున్నాయని వైద్యాధికారులు మలేరియా, డెంగీ, టైఫాయిడ్ జ్వరాలు వ్యాపించకుండా చర్య తీసుకోవాలన్నారు. బాషిక వెంకటేష్ పార్టీలో చేరడంతో ఆయనకు ఖైసర్ కండువా కప్పారు. మండల యూత్ అధ్యక్షుడు రాజేష్, మనోజ్, యాకూబ్‌పాషా, రమణయ్య, కాంతయ్య, రవీందర్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



జాలిగపు తిరుపతి, పశువైద్యాధికారి, జంగాలపల్లి

అంశం: పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులు, నివారణ

ములుగు రూరల్:

ప్రశ్న: ఈ సీజన్‌లో పశువులకు వచ్చే ప్రధాన సమస్యలు ఏవి ?

సమాధానం: గొర్రెలకు, మేకలకు ప్రధానంగా బ్లూ టన్నింగ్ (నాలుక నీలిరంగులోకి మారడం) వచ్చే అవకాశం ఉంది. టీకాలు వేయించడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు.

ప్రశ్న: వర్షాకాలంలో సాధారణంగా గొర్రెలు ఎక్కువ శాతం కుంటుతుంటాయి వాటికి కారణాలు?

సమాధానం: వర్షాకాలం గొర్రెలు, మేకలు ఎక్కువ సేపు బురదలో ఉండడం వల్ల వాటి కాళ్ల డెక్కల్లోకి బురద చేరి ఇన్‌ఫెక్షన్‌లు సోకుతాయి. డెక్కలను కోయకుండా ఆంటిబయాటిక్, పెయిన్‌కిల్లర్ ఇంజెక్షన్ వాడితే తగ్గిపోతుంది.

ప్రశ్న: గొర్రెల పెంపకంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి?

సమాధానం: ముఖ్యంగా పెంపకందారులు గొర్రెలు తడిగడ్డి మేయకుండా చూసుకోవాలి. దీంతో పాటు గొర్రెల కొట్టాలను పొడిగా ఉండేలా చూడాలి. దీంతో గొర్రెలు, మేకలు ఆరోగ్యంగా ఉంటాయి.